


# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 94, పేజీలు - 08
శుక్రవారం, జూలై 2, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## నల్లబ్యాడ్జీలతో సభకు వచ్చిన బీఆర్ఎస్ సభ్యులు

-సీఎం, డిప్యూటీ సీఎం క్షమాపణ చెప్పాలని డిమాండ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో నల్లబ్యాడ్జీలతో బీఆర్ఎస్ నిరసన తెలిపింది. బుధవారం సీఎం, డిప్యూటీ చేసిన మహిళలపై చేసిన కామెంట్స్‌కు క్షమాపణలు చెప్పాల్సిన ఆ పార్టీ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఆ కామెంట్స్‌కు నిరసనగానే ఇలా నల్లబ్యాడ్జీలతో సభకు హాజరైనట్టు సభ్యులు పేర్కొన్నారు. మహిళా ఎమ్మెల్యేలకు క్షమాపణలు చెప్పాలని సభలో కూడా బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు. ఓవైపు మంత్రులు బిల్లులు ప్రవేశపెడుతున్నారు మరోవైపూ బీఆర్ఎస్ నేతలు ఆందోళనలు చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన కామెంట్స్‌కు సభలో క్షమాపణ చెప్పాల్సిందేనంటూ నినాదాలు చేశారు. అప్పటి వరకు తమ నిరసన కొనసాగుతుందని గట్టిగా

6లో

## ఇద్దరు అక్కలను అడ్డం పెట్టుకుని
# బీఆర్ఎస్ రాజకీయం

- బీఆర్ఎస్‌పై అసెంబ్లీలో సీఎం రేవంత్ విమర్శలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ అక్కలను అడ్డం పెట్టుకుని రాజకీయ చేస్తోందని.. సభను స్తంభింప చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిని సొంత అక్కలుగానేభావించానని ఓ అక్క తనను నడి బజారులో వదిలేసినా ఏం అనలేదని అన్నారు. మరో అక్క కోసం ఎన్నికల ప్రచారానికి వెళ్లానని అప్పటి కేసుల్లో ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నట్లు చెప్పారు. ప్రచారానికి వచ్చిన తమ్ముడిపై కేసులు ఎత్తేయాలని ఎప్పుడైనా చెప్పారా.? అంటూ సీఎం ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతల మాటలు నమ్మొద్దని ఆ అక్కలకు చెబుతున్నట్లు పేర్కొన్నారు. 'పార్టీని వదిలి వెళ్లిన వారిలో ఒకరు మహిళా కమిషన్ ఛైర్మన్ పదవి తెచ్చుకున్నారు. ఇద్దరు ఎమ్మెల్యేలు అయ్యారు. నన్ను నమ్ముకున్న అక్కలు మంత్రులై ముందు వరుసలో ఉన్నారు. ఇక ఆ తమ్ముడిని నమ్ముకున్న అక్కల పరిస్థితి ఎలా ఉందో అంతా చూస్తున్నారు. మీరు నమ్ముకున్న వ్యక్తి సొంత చెల్లెలే తీహార్ జైలులో ఉన్నారు.' అంటూ సీఎం వ్యాఖ్యానించారు.

### ఆదివాసీ బిడ్డను అవమానించారు

తన కుటుంబ సభ్యురాలు, ఆదివాసీ బిడ్డ సీతక్కను ఎంతో అవమానకరంగా మాట్లాడారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమెను అవమానించేలా సోషల్ మీడియాలో మీమ్స్ పెట్టారని.. ఇదేనా మీ నీతి అంటూ ప్రశ్నించారు. తాను మహిళలను గౌరవిస్తానని నన్ను నమ్ముకున్న అక్కలు మంత్రులయ్యారని అన్నారు. దళితుడైన స్పీకర్ ముందు కింద కూర్చోవడం ఇష్టం లేకే కేసీఆర్ సభకు రాలేదని ధ్వజమెత్తారు. దళితుడిని అధ్యక్షా అనే పరిస్థితి కాంగ్రెస్ తీసుకొచ్చిందని అన్నారు. 'బీఆర్ఎస్ దళిత వ్యక్తిని సీఎంను చేస్తానని మోసం చేసింది. దళితునికి ఉప ముఖ్యమంత్రి పదవి ఇస్తానని చెప్పి బర్తరఫ్ చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఏఐసీసీ అధ్యక్షునిగా ఖర్గేను నియమించారు. గడ్డం ప్రసాద్‌ను స్పీకర్‌ను చేశారు.' అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

### సభలో గందరగోళం



అంతకు ముందు బీఆర్ఎస్ సభ్యుల ఆందోళనతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. స్పీకర్ ఛాంబర్ ఎదుట ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ సభ్యులను మార్షల్స్ బయటకు తీసుకొచ్చారు. మహిళా ఎమ్మెల్యేలపై సీఎం

6లో

## వయనాడ్‌లో పర్యటించిన
# రాహుల్, ప్రియాంక

- బాధితులకు పరామర్శ



**వాయనాడ్ (ప్రశ్న న్యూస్)** వయనాడ్‌లో ప్రభావిత ప్రాంతాల్లో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పర్యటించారు. అక్కడి పరిస్థితులు చూస్తుంటే గుండె తరుక్కుపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనతో పాటు ప్రియాంక గాంధీ కూడా ఉన్నారు. ఇప్పటి వరకూ ఈ విపత్తు కారణంగా 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. శిథిలాలు తొలగిస్తున్న కొద్ది మృతదేహాలు బయట పడుతున్నాయి. ఇక్కడి పరిస్థితులు చూస్తుంటే గుండె బరువెక్కుతోందని రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కష్ట కాలంలో వయనాడ్ ప్రజలకు నేను, ప్రియాంక అండగా నిలబడతామని హామీ ఇచ్చారు. సహాయక చర్యల్ని దగ్గరుండి పరిశీలిస్తున్నట్టు చెప్పారు రాహుల్. బాధితులందరికీ పునరావాసం కల్పించేందుకు తమ

6లో

## అవినీతి, విధ్వంస పాలనతో
# రాష్ట్రాన్ని నిర్వీర్యం చేశారు

- వర్షంలోనే సీఎం చంద్రబాబు ప్రసంగం - లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్ అందజేత




**అనంతపురం** గత ఐదేళ్ల పాలనలో అవినీతి, విధ్వంసం, అసమర్థ పాలనతో రాష్ట్రాన్ని నిర్వీర్యం చేశారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మండలం గుండుమలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇంటికే నేరుగా వెళ్లి పింఛన్ డబ్బులు అందించారు. ఈ క్రమంలో వారి సమస్యలు తెలుసుకున్న సీఎం వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట బీసీ సంక్షేమం, జౌళి శాఖల మంత్రి సవిత, స్థానిక టీడీపీ నేతలు, అధికారులు ఉన్నారు. అనంతరం గుండుమలలో నిర్వహించిన ప్రజావేదిక సభలో పింఛన్ లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడారు. వర్షంలోనే ఆయన తన ప్రసంగం కొనసాగించారు.

### మేం పాలకులం

6లో

## తెలంగాణ కేబినెట్
# కీలక నిర్ణయాలు

-తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల జారీకి కేబినెట్ సబ్ కమిటీ
- ఓఆర్ఆర్ వరకు జీహెచ్ఎంసీ విస్తరణకు కేబినెట్ సబ్ కమిటీ
- జాబ్ క్యాలెండర్, స్కిల్ యూనివర్సిటీకి మంత్రివర్గం ఆమోదం

6లో



## మృతదేహాలను చూసి
# వణికిపోతున్న డాక్టర్లు

- వయనాడ్‌లో హృదయవిదారక ఘటనలు



**వయనాడ్ (ప్రశ్న న్యూస్)** దేవభూమి కేరళలో ఎటు చూసినా గుండె తరుక్కుపోయే దృశ్యాలే దర్శనం ఇస్తున్నాయి. చెల్లాచెదురైన మృతదేహాలు, రాళ్లు, మట్టి, బురదతో శవాల దిబ్బగా కనిపిస్తోంది. ఇక గాయపడిన వారు సమీపంలోని ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మరోవైపు తీవ్రంగా గాయాలైన వారిని పెద్ద ఆస్పత్రులకు తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నారు. మృతదేహాలకు

6లో

## ఎస్సీ వర్గీకరణపై
# సుప్రీంకోర్టు చారిత్రక తీర్పు

- సబ్ కోటా ఉండొచ్చని తెల్చి చెప్పిన న్యాయస్థానం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు చారిత్రక తీర్పు ఇచ్చింది. వర్గీకరణకు రాష్ట్రాలకు అధికారం కల్పిస్తూ తీర్పు వెలువరించింది. ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఉందని కోర్టు స్పష్టం చేసింది. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం వర్గీకరణ చేపట్టేందుకు లైన్ క్లియర్ చేసింది. చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ సహా ఏడుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెల్లడించింది.

6లో

## మహిళలను సీఎం అవమానించారు,
# క్షమాపణ చెప్పాల్సిందే

- బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బడ్జెట్ పై కేటీఆర్ నిజాలు మాట్లాడుతుంటే దానిని డైవర్ట్ చేసేందుకనే సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్లోకి రమ్మనడమే నేను చేసిన తప్పా? అంటూ మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి మహిళలంటే గౌరవం లేదని మండిపడ్డారు. బేషరతుగా ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్లో మాజీ మంత్రులు సబితాఇంద్రారెడ్డి, సునీత లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్యే కోవా లక్ష్మి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం



## శ్రీశైలంలో డ్యామ్ ఉగ్రరూపం

- ఆకట్టుకుంటున్న డ్రోన్ దృశ్యాలు

6లో



## రైఫిల్ షూటింగ్‌లో
# స్వప్నిల్‌కు కాంస్యం

- 3కి చేరిన భారత్ పతకాల సంఖ్య



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పారిస్ ఒలింపిక్స్ 2024లో భారత్ మూడో పతకం సాధించింది. షూటింగ్ విభాగంలో భారత

5లో

## హిమాచల్ ప్రదేశ్‌నీ ముంచెత్తుతున్న వర్షాలు

6లో

- క్లౌడ్ బరస్ట్ కారణంగా 50 మంది గల్లంతు



## ఇక్కడ న్యూయార్క్‌ను
# తలదన్నే సిటీ

- స్కిల్ యూనివర్సిటీకి సీఎం రేవంత్ శంకుస్థాపన

6లో



## గ్రేటర్ హైదరాబాద్
# పరిధి పెంపు.?

- మున్సిపాలిటీలు, 20 కార్పొరేషన్లు విలీనం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు రేవంత్ సర్కార్ ప్రణాళికలు రూపొందిస్తోంది. అందుకు అనరమైన కీలక చర్యలు తీసుకుంటుంది. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌తో పాటు కొత్తగా రంగారెడ్డి జిల్లా ముచ్చర్ల వద్ద నాలుగో సిటీని నిర్మించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి బుధవారం (జులై 31) అసెంబ్లీలో ప్రకటించారు. ఇక హైదరాబాద్ నగర విస్తరణపై

6లో



# నిద్రిస్తున్న వృద్ధురాలిని పీక్కుతిన్న కుక్కలు

## - సిరిసిల్ల జిల్లాలో ఘోరం

**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఇటీవల కుక్కల దాడుల ఘటనలు పెరుగుతున్నాయి. చిన్నారులు, వృద్ధులు అందరిపై దాడులు చేస్తూ భయాందోళనకు గురి చేస్తున్నాయి. తాజాగా, రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఘోరం జరిగింది. నిద్దిస్తోన్న వృద్ధురాలిపై పిచ్చికుక్కలు దాడి చేయగా ఆమె మృతి చెందింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండా గ్రామంలో పిట్ల రాజ్యలక్ష్మి అనే వృద్ధురాలు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమైంది. కుటుంబ సభ్యులు ఆమెను ఓ గదిలో ఉంచి ఆహారం అందిస్తున్నారు. రోజూ మాదిరిగానే బుధవారం రాత్రి వృద్ధురాలికి భోజనం చేయించి ఇంట్లో పడుకోబెట్టి వెళ్లారు.

### - గుంపుగా దాడి

వృద్ధురాలు ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో పిచ్చికుక్కల గుంపు ఇంట్లో ప్రవేశించి ఆమెపై దాడి చేశాయి. గొంతు, చేతులు, ఇతర అవయవాలను పీక్కుతిన్నాయి. ఉదయం లేచి చూసేసరికి రక్తపు మడుగులో వృద్ధురాలు విగతజీవిగా పడి ఉంది. ఆమె పక్కనే దాడి చేసిన ఓ కుక్క ఉండగా.. ఆగ్రహించిన కుటుంబ సభ్యులు దానిపై దాడి చేసి చంపేశారు. మృతురాలికి ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ ఘటనతో స్థానికంగా తీవ్ర భయాందోళన నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



### - మరో దారుణం

అటు, నాగర్ కర్నూల్ జిల్లాలో మరో దారుణం చోటు చేసుకుంది. ఓ తండ్రి కన్న కొడుకునే గోనెసంచిలో కట్టి చెరువులో పడేసిన ఘటన కొల్లాపూర్‌లో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొల్లాపూర్‌లో ఓ తండ్రి కన్న కొడుకుపై దారుణంగా ప్రవర్తించాడు. కొడుకు సరిగ్గా చదవట్లేదని విచక్షణ కోల్పోయి బాలున్ని గోనెసంచిలో కట్టేసి చెరువులో పడేశాడు. బాలుడు ఏడుపు విన్న స్థానికులు రక్షించారు. దీనిపై పోలీసులకు సమాచారం అందించగా బాలుడి తండ్రిని అదుపులోకి తీసుకున్నారు.

# విద్యల్లో రాణిస్తున్న విద్యార్థినికి లయన్స్ క్లభ్ ప్రోత్సాహం




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీకి చెందిన రంగారెడ్డి కుమార్తె మౌనిక రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 3 సంవత్సరం విద్యాను అభ్యసిస్తుంది. విద్యల్లో రాణిస్తున్న మౌనిక రెడ్డికి లయన్స్ క్లభ్ ప్రోత్సాహంతో రూ30 వేల రూపాయలను చందానగర్ లోని హెూప్ కార్యాలయంలో అందచేసారు. ఈ సందర్భంగా లయన్స్ క్లభ్ జోన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ... తమ క్లభ్ ద్వారా గత 3 సంవత్సరాలుగా మౌనిక రెడ్డికి ఆర్థిక సహాయం అందచేస్తున్నట్లు కొండ విజయ్ కుమార్ తెలిపారు. తమ క్లభ్ ద్వారా రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యాక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లభ్ అద్యక్షుడు బసిరెడ్డి మధూసుధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శాంతి భూషన్ రెడ్డి, ట్రెజరర్ ప్రవీణ్ రెడ్డి, మారం వెంకట్, నూకల సందీప్, మారం ప్రసాద్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కేంద్రాలను అత్యంత పటిష్టంగా నిర్వహించాలి

## - జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి - జోన్ వ్యాప్తంగా డీసీలు అధికారులతో టెలీ కాన్ఫరెన్స్?

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ప్రజా సమస్యలపై వినతులను స్వీకరించటంతో పాటు పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. అధికారులకు ప్రజలకు వారధులుగా ఉండే ప్రజా పాలన కేంద్రాలు పటిష్టమైన పనితీరుతో కొనసాగాలన్నారు. బల్దియా కమీషనర్ అమ్రాపాలి పలు అంశాలపై నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్? అనంతరం జడ్సీ ఉపేందర్‌రెడ్డి జోన్‌లోని డీసీలు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరిలు, అసిస్టెంట్ ఇంజనీర్లు మెడికల్ ఆఫీసర్లు పారిశుద్ధ్యం, సానిటరీ సూపర్వైజర్లు, ఎంటమాలజీ విభాగం ఫుడ్ సెఫ్టీ విభాగం అధికారులతో గురువారం టెలీ కాన్ఫరెన్స్? నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డుకో ప్రజా పాలన కేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ఉదయం పది గంటల వరకు అందుబాటులో ఉంటాయని, ప్రజల సమస్యల వినతుల స్వీకరణను చేపడుతున్నామన్నారు. వారి వినతులను ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారపు చర్యలు చేపట్టాలని జడ్సీ అధికారులకు సూచించారు. జోన్ వ్యాప్తంగా సినిమా హాల్స్?, మాల్స్?లలో పార్కింగ్, తిను బండారాలపై ఎప్పటికపుడు తనిఖీలు చేపట్టాలని సూచించారు. మురికి వాడలలో పారిశుద్ధ్య నిర్వహణను పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటికి స్వచ్ ఆటో వెళ్లేలా చెత్తను సేకరించేలా, ప్రతి వాణిజ్య దుకాణం ఎదుట చెత్త డబ్బాలను ఏర్పాటు చేసుకునేలా పర్యవేక్షణ చేపట్టాలని జడ్సీ ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు స్థానిక ప్రజలు అసోసియేషన్‌లను భాగస్వాములను చేస్తూ లేక్‌లలో దోమల నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ఫాగింగ్‌ను నిర్లక్ష్యం చేయవద్దని ముందస్తుగా కాలనీలకు సమాచారం అందించాలని జడ్సీ సూచించారు. ప్రతీ శుక్రవారం వాలంటీర్లతో కాలనీలలో ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టినందున రహదారులపై ఏర్పడ్డ గుంతలను తక్షణమే పూడ్చివేయాలని, దెబ్బతిన్న మ్యాన్ హెూల్స్?లకు మరమ్మతులు చేపట్టాలని జడ్సీ సూచించారు. ఈ నెల 15వ తేదీ లోగా పూర్తిస్థాయిలో జీవీపీలను ఎత్తివేయాలని, ఇంజినీరింగ్, పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికపుడు క్షేత్రస్థాయిలో ఉండి పనులను పర్యవేక్షించాలని జడ్సీ ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు.




# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

## - శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ఎస్సీ వర్గీకరణపై సుప్రీం చారిత్రాక తీర్పు వెలువరించింది అని, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్రంలోఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...50ఏళ్ల సుదీర్ఘకాల సమస్యకు నేడు పరిష్కారం లభించిందని అన్నారు. దళితులందరకీ ఇది శుభపరిణామం అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ విషయాన్ని తెర మీదికి తీసుకొచ్చి మూడు దశాబ్దాల పోరాటాన్ని సాధించిన మంద కృష్ణ మాదిగ కు ఉద్యమకారులకు అభినందనలు తెలిపారు.

# ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన మండల విద్యాధికారి నీలకంఠం



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) నేషనల్ అచీవ్మెంట్ సర్వే 2024 లో విద్యార్థుల యొక్క మెరుగైన ఫలితాల కోసం మండలంలోని ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులందరికీ రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్నిఏర్పాటుచేయడంజరిగింది. 31.07.2024 మొదటి రోజు 50% మంది 01.08.2024 న రెండవ రోజు50% మంది ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా రెండవ రోజు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి నీలకంఠం సందర్శించడం జరిగింది, ఇట్టి శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మండల విద్యాధికారి విద్యార్థుల్లో మెరుగైన నైపుణ్యాలు సాధించడానికి ఏర్పాటు చేసినటువంటి ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని, %చీజజు=ు% నిర్దేశించిన సామర్థ్యాలను విద్యార్థులకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను సంసిద్ధత చేయాలని అదేవిధంగా ప్రతి విద్యార్థికి కచ్చితంగా చదవడం రాయడం వచ్చే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను సంసిద్ధత చేయాలని అదేవిధంగా ప్రతి విద్యార్థికి కచ్చితంగా చదవడం రాయడం వచ్చే విధంగా పెంపొందించాలని అదేవిధంగా ప్రతి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తెలియజేయడం జరిగింది. ఇట్టి శిక్షణ కార్యక్రమానికి మండల నోడల్ అధికారి సత్యనారాయణ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ మరియు రిసోర్స్ పర్సన్ లు సత్యనారాయణ, కరుణాకర్, శ్రీరామ్, ఏగొండ తో పాటు మండల మరియు కాంప్లెక్స్ సిబ్బంది సంపత్ కుమార్, రాజశేఖర్, సాయి రాములు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిండు సభలో తెలంగాణ ఆడబిడ్డలను అవమానించిన

## సీఎం రేవంత్ రెడ్డి సభ సాక్షిగా క్షమాపణలు చెప్పాలి..!



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ మహిళా శాసనసభ్యుల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ, సీఎం వెంటనే క్షమాపణ చెప్పాలని మెదక్ పట్టణంలోనీ మున్సిపల్ కార్యాలయం ఎదుట మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్ ఆధ్వర్యంలో బస్టాండ్ రోడ్డుపై సీఎం దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. అనంతరం రహదారి నిర్బంధం చేసి డౌన్ డౌన్ రేవంత్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. ఈ అహంకారపు ధోరణి మానుకోవాలని మరియు వారు మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఆరు పథకాలు మరియు వాటిలో ఉన్న ఉప పథకాలు వెంటనే అమలు చేయాలని తెలంగాణలో ప్రజా పాలన కాదు రాక్షస పాలన కొనసాగుతుందని తీరు మార్చుకోవాలని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోపట్టణ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డమీద కృష్ణ గౌడ్సీనియర్ నాయకులు ఆకిరెడ్డి కృష్ణారెడ్డి చింతల నరసింహులు కౌన్సిలర్స్ వంజరి జయరాజ్ ప్రభు రెడ్డి కసాపురం మధు మాజీ కౌన్సిలర్స్ పెరిక కిషన్ ఏనుగుల రాజు గోవిందు అంకం చంద్రకళ మహమ్మద్ గౌస్ నాయకులు అజ్గర్ అలీ గుండు బాలరాజ్ ఎన్నారపు యాదగిరి తుమ్మల లక్ష్మీనారాయణ మహమ్మద్ ఇస్మాయిల్ ఫజల్ రుక్మాచారి చాకలి శ్రీను నరేందర్ గౌడ్ ముకుందం తిరుపతి హుస్సేన్ గోపాల్ యువ నాయకులు పూసల సంతోష్ సంఘ శ్రీకాంత్ గంజి నవీన్ కిరణ్ చాన్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు 3 కోట్ల 20 లక్షల మోసం చేసిన దళారి



పోలవరం ( ప్రశ్న న్యూస్) ఏలూరు జిల్లా పోలవరం మండలం కొత్త పట్టిసీమ, గూటాల, పోలవరం గ్రామాలలో రైతులు వద్ద ధాన్యం మొక్కజొన్న కొనుగోలు చేసి రైతులకు ఇవ్వవలసిన 3 కోట్ల 20 లక్షల రూపాయలు ఇవ్వకుండా మోసం చేసిన దళారి రైతులు వద్ద తీసుకున్న ధాన్యం మొక్కజొన్నను కోయ్యలగూడెం మండలం గౌరవరం గ్రామంలో గల గోడౌను లో దాచి ఉంచి వాటిని లారీ ల ద్వారా బయటకు తరలిస్తున్న సమయంలో రైతులు వెళ్లి వాటిని ఆఫ్ చేసిన రైతులు




మూడు రోజులుగా గోడౌన్ వద్దే టెన్ట్ వేసుకుని ధర్నా చేస్తున్నారు వారికి ఏలూరు జిల్ల ఎంపీపీ సంఘం అధ్యక్షులు పోలవరం ఎంపీపీ సుంకర వెంకట రెడ్డి రైతు సంఘం నాయకులు శ్రీనివాస్ సంఘీభావం తెలియజేశారు రైతులు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారులిరైతులకు తగిన న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలియజేశారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాధ్యతల స్వీకరణ



దర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా దార్పల్లి మండల కేంద్రంలో నీ ఇటీవల ప్రభుత్వం జరిపిన బదిలీల కారణంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల బిక్నూర్ ప్రిన్సిపాల్ శ్రీనాథ్ బదిలీపై ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్పల్లికి వచ్చారు. ఈ సందర్భంగా కళాశాల కొత్త గా ప్రిన్సిపాల్ గా తన యొక్క బాధ్యతలను స్వీకరించి అధ్యాపకులను, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కళాశాలను అన్ని రంగాలలో ముందు ఉంచుతానని ఉద్ఘాటించారు. కళాశాల ఉన్నతి కోసం తోడ్పాటు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్ బాబు ,హరిత, ప్రసన్నజ్యోతి, వరుణ్ కుమార్, బాలయ్య, ప్రవీణ్, విట్టల్, మహిపాల్, అరుణ, గంగాప్రసాద్, తదితరులు పాల్గోన్నారు.

# పోలవరం కొండచిలువ హతమార్చిన గ్రామస్తులు



పోలవరం (ప్రశ్న న్యూస్) పోలవరం మండలం పట్టిసీమలో ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి వరద జలా లలో కొట్టుకు వచ్చిన కొండచిలువ పట్టిసీమ రివర్ ఇన్ అతిథి గృహం పరిసరాల్లో సంచరిస్తుండడంతో స్థానికులు గమనించారు యువకులు దానిని కర్రలతో కొట్టి చంపారు

# జూరాల ప్రాజెక్టు వద్ద కనిపించని హెచ్చరిక బోర్డు

గద్వాల (ప్రశ్న న్యూస్) నియోజకవర్గంలో ధరూర్ మండల పరిధిలో ఉన్న ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రాంగణంలో హెచ్చరిక బోర్డు లేకపోవడంతో సందర్శకుల నీటి సమీపంలో వెళ్లి ఫోటోలు, సెల్ఫీలు తీసుకుంటున్నారని, అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపించారు. వీలైన త్వరలో హెచ్చరిక బోర్డ్ ఏర్పాటు చేసి సందర్శకులు నీటి సమీపంలో వెళ్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని సందేశాన్ని కోరారు

# ప్లీజ్ మేడం మీరు వెళ్ళకండి మేడం అంటూ విద్యార్థులు కంటతడి



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మ్యాథమెటిక్స్ ఎల్ సునీత మేడం బదిలీపై మాచవరం కు వెళ్లడంతో గురువారం నాడు పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులు ఎల్ సునీత మేడం ను ప్లీజ్ మేడం మీరు వెళ్లకండి అని మేడం ను వేడుకొని కన్నీటి శోకములో మునిగిపోయాయి విద్యార్థుల ప్రేమ ఆప్యాయత చూసి ఉపాధ్యాయులు కూడా కట్ట తడి పెట్టుకున్నారు గత 12 సంవత్సరాల నుండి కొల్చారంలో విధులు నిర్వహిస్తున్న మ్యాథమెటిక్స్ ఎల్ సునీత మేడం విద్యార్థులకు బోధనే కాకుండా విద్యార్థులకు అన్ని విధాలుగా విద్యార్థులను ఆదుకునే ఎల్ సునీత మేడం విద్యార్థుల మధ్య లేదు అనే మాట జీర్ణించుకోలేకపోతునమని విద్యార్థులు కంటతడి పెట్టారు మ్యాథమెటిక్స్ ఎల్ సునీత మేడం మాట్లాడుతూ నేను ఎక్కడికి వెళ్ళినా కానీ మీ ప్రేమ ఆప్యాయతలను ఈ జన్మకు మరువలేను అని విద్యార్థులకు సూచించారు విద్యార్థులందరూ బాగా చదివి ఇటు పాఠశాలకు, అటు తల్లిదండ్రులకు , ఉపాధ్యాయులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు పలు సూచనలు చేశారు . తదుపరి ఉపాధ్యాయురాలు , విద్యార్థులు ఎల్ సునీత మేడం ను పూలమాలతో శాలువతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు, విద్యార్థులు పూర్వ విద్యార్థులు తదితరులు.

# ముర్రుపాలు పుట్టిన పాపలకి శ్రీరామరక్ష

**- తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరుపుకున్న అంగన్వాడి టీచర్లు**



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం మైలారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యత గురించి అలాగే ముర్రుపాల ఆవశ్యకత గురించి ముర్రు పాలు బిడ్డకు వ్యాధి నిరోధక టీకాగా పనిచేస్తాయి సర్వరోగ నివారిణిగా పనిచేస్తాయి కాబట్టి బిడ్డకు మొదటి పాలు ఇవ్వద్దని మూఢనమ్మకంతో ఉన్న మహిళలు కచ్చితంగా అందరూ పిల్లలకు మొదటి జన్నుపాలు కచ్చితంగా ఇవ్వాలి అవే బిడ్డకు ఆరోగ్య రక్ష అని తెలియజేశారు. బిడ్డ పుట్టిన వెంటనే తప్పకుండా ముర్రుపాలని పట్టాలని అలాగే ప్రతి ఒక బిడ్డకు రెండు సంవత్సరాల వరకు తప్పకుండా తల్లిపాలను తాగించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత,అంగన్వాడీ టీచర్లు రాణి, గంగామణి, ఆశా వర్కర్లు గ్రామంలోని తల్లులందరు పాల్గొనడం జరిగింది.

# బాలిక పట్ల వృద్ధుడు అసభ్య ప్రవర్తన



ఓజిలి ( ప్రశ్న న్యూస్) ఎక్కడ స్త్రీలు పూజలందుకుంటారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు. యత్ర నార్యస్తు పూజ్యతే తత్ర దేవతే రమంతే అన్నారు. అంటే స్త్రీలు ఎక్కడ పూజింపబడతారో అక్కడ దేవతలు నాట్యం చేస్తారని అర్థం. కానీ రోజురోజుకీ స్త్రీలపై పెరుగుతున్న అత్యాచారాలు, అకృత్యాలు ఆందోళన కలిగిస్తున్నాయి. మహిళలపై మాత్రం దాడులు, దారుణాలు ఆగడం లేదు. అర్ధరాత్రి స్త్రీలు స్వేచ్ఛగా సంచరించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం అని మహాత్మాగాంధీ ఉద్ఘాటించారు. మహాత్ముడు అర్ధరాత్రి అన్నాడు. కానీ పట్టపగలే తిరగలేని పరిస్థితి దాపురించింది. ఇంటి నుంచి వెళ్ళిన అమ్మాయి / మహిళ క్షేమంగా తిరిగొస్తుందన్న నమ్మకం లేదు. దారిలో ఎక్కడ ఏ అపాయం పొంచి ఉందో ఊహించలేని పరిస్థితి నెలకుంది.

**- పూర్తి వివరాల్లోకి**

కాటికి కాలు జపాల్సిన వయస్సులో ఓ వృద్ధుడు ఏడేళ్ల బాలికపై పైశాచికంగా ప్రవర్తించాడు. విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు అతడికి దేహశుద్ధి చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఓజిలి పోలీసుల కథనం మేరకు..పోలీ పున్నేపల్లి ఎస్సీ కాలనీలో ప్రాథ మిక పాఠశాలలో గిరిజన బాలిక ఒకటో తరగతి చదువు తోంది. ఈ క్రమంలో రోజులానే ఆ బాలిక పాఠశాలకుఖ వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వెళ్తుండగా బాలికపై కన్నే సిన ఈశ్వరయ్య(60) అనే వృద్ధుడు బాలికను పట్టుకుని అసభ్యకరంగా ప్రవర్తించాడు. దీంతో బాలిక ఏడుస్తూ కాలనీలోకి వచ్చి బంధువులు, గ్రామస్తులకు విషయం చెప్పింది. గ్రామస్తులు వృద్ధుడిని పట్టుకుని దేహశుద్ధి చేశారు. సమాచారం అందుకున్న నాయుడుపేట రూరల్ సీఐ జగన్ మోహన్ రావు , ఓజిలి ఎస్ఐ రవిబాబు సంఘటనా స్థలానికి చేరుకుని బాలిక నుంచి వివరాలు సేకరించారు. వృద్ధుడిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్లకు తరలిం చిబాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు ఓజిలి పోలీసు వారు కేసు నమోదు చేసుకున్న దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మహా జననేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

## మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం



మంథని ( ప్రశ్న న్యూస్) 30 సంవత్సరాల ఉద్యమం,ఎన్నో అవమానాలు ఎన్నో అవహేళనల తరువాత నెరవేరిన ఉద్యమ ఫలితం ఏ బి సి డి ఎస్సీ. వర్గీకరణ వర్గీకరణ మాదిగ జాతి ఉపకులాల బిడ్డలకు అనుకూలంగా సాక్షాత్తు సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం పై హర్షం వ్యక్తం చేస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలు హైదరాబాదులోని ఉప్పల్ ఆర్టీసీ డిపో ఆవరణలో ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి కండక్టర్ గారి ఆధ్వర్యంలో మహా జననేత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది అనంతరం టపాసులు పేల్చి స్వీట్లు పంచడం జరిగింది ఈ కార్యక్రమంల మాదిగ ఆర్టీసీ కండక్టర్ డ్రైవర్ సోదరీ సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది.

# ఎమ్మెల్యే బండ్ల పార్టీ మార్పులో బిగ్ ట్విస్ట్ మంత్రి జూపల్లి



గద్వాల(ప్రశ్న న్యూస్)గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పార్టీ మార్పులో బిగ్ ట్విస్ట్ చోటుచేసుకుంది మళ్లీ సొంత గూటికి వెళ్లాలని నిర్ణయించుకున్న బండ్లను బుజ్జగించేందుకు మంత్రి జూపల్లి గురువారం ఉదయం ఆయన ఇంటికి వెళ్లారు ఈ సందర్భంగా ఆయన కృష్ణమోహన్ రెడ్డిని పార్టీ మారొద్దని బుజ్జగించారు అనంతరం మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడుతూ గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ఇంకా కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారని తెలిపారు పాత సంబంధాలతోనే ఇటీవల బీఆర్ఎస్ నేతలను కలిశారని పేర్కొన్నారు బండ్ల పార్టీ మార్పు వార్తలు అన్ని ఊహగానాలే అని కొట్టి పడేశారు తమ మధ్య ఎలాంటి గ్యాప్ లేదని అందరం కలిసే ఉన్నామని తెలిపారు.

# మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం



మంథని ( ప్రశ్న న్యూస్) 30 సంవత్సరాల ఉద్యమం, ఎన్నో అవమానాలు ఎన్నో అవహేళనల తరువాత నెరవేరిన ఉద్యమ ఫలితం ఏ బి సి డి ఎస్సీ. వర్గీకరణ వర్గీకరణ మాదిగ జాతి ఉపకులాల బిడ్డలకు అనుకూలంగా సాక్షాత్తు సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం పై హర్షం వ్యక్తం చేస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలు మంథని పట్టణంలోని అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో మహా జననేత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది అనంతరం టపాసులు పేల్చి స్వీట్లు పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో మాదిగ యువసేన రాష్ట్ర కోఆర్డినేటర్ మంథని సామ్యూల్, ఎమ్మార్పీఎస్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు అక్కపాక సంపత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేల్పుల గట్టయ్య బూడిద శంకర్, బూడిద తిరుపతి, బూడిద గణేష్, వేల్పుల సురేష్ ఇరువురాల ప్రసాద్, మంథని సత్యం, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన మాదిగ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# తాసిల్దార్ కు వాడ బలిజ సంఘం రాష్ట్ర కమిటీ సన్మానం



నూగూరు వెంకటాపురం(ప్రశ్న న్యూస్)ములుగు జిల్లా వెంకటాపురం మండల తాసిల్దార్ కార్యాలయం లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తాసిల్దార్ పి .లక్ష్మీ రాజయ్య కలిసి తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘణంగా సత్కరించి, శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం అధ్యక్షులు డర్ర దామోదర్, వాడ బలిజ రాష్ట్ర అధికార ప్రతినిధి తోట మల్లికార్జునరావు, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గగ్గురి రమేష్, ములుగు జిల్లా యూత్ అధికార ప్రతినిధి కొప్పుల మహేష్ , ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లె మల్లికార్జున్ ,వెంకటాపురం మండల అధ్యక్షులు బొల్లె సునీల్, వాజేడు మండల అధ్యక్షులు గార నాగార్జున్ , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వాదం సుధాకర్, కోశాధికారి బొల్లె సారయ్య, కార్యదర్శి ఎర్రావుల కన్నయ్య, డర్ర రాంప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షులు బొల్లె వంశీ, మండల కార్యవర్గ సభ్యులు సనగొండ పోతురాజు, బోగట నరసింహారావు పాల్గొనడం జరిగింది.

# జర్నలిస్టులపై వేదింపులను సహించబోము

**- ప్రభుత్వం జీఓ నెం :84ను అమలు చేయాలి**
**- గూడూరు డివిజన్ స్థాయిలో జర్నలిస్ట్ జేఏసీ బలోపేతం**
**- జర్నలిస్ట్ జేఏసీ కన్వీనర్ బాబు మోహన్ దాస్, చైర్మన్ మీజూరు మల్లిఖార్జున రావు**
**- మనుబోలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ కార్యవర్గం ఏర్పాటు**
**- అధ్యక్షులు గా జగదీష్,ప్రధాన కార్యదర్శి గా జయకర్**
**- నూతన కమిటీకి ఘన సత్కారం**



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** గూడూరు డివిజన్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ ని డివిజన్ స్థాయి లో బలోపేతం చేసి జర్నలిస్ట్ లకు వేధింపుల నుంచి రక్షణ కల్పించేలా కృషి చేస్తామని జే ఏ సీ కన్వీనర్ గుంజాపల్లి బాబు మోహన్ దాస్ పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రమైన మనుబోలు లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ ల సమావేశం జరిగింది.జే ఏ సీ కన్వీనర్ బాబు మోహన్ దాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జే ఏ సీ చైర్మన్ మీజూరు మల్లిఖార్జున రావు,ప్రతినిధులు షేక్ జమాలుల్లా,ఉడతా శరత్ యాదవ్, శివ, సుబ్రహ్మణ్యం, నన్నూరు లక్ష్మణ్ లు ముఖ్య అతిధులు గా హాజరై ప్రసంగించారు. ఈ సందర్బంగా మీజూరు మల్లిఖార్జున రావు మాట్లాడుతూ జర్నలిస్ట్ లను ఇబ్బందులకు గురి చేసే వారిపై న్యాయపరంగా లీగల్ సెల్ ద్వారా చట్టపరమైన చర్యలు చేపడతామన్నారు.జర్నలిస్ట్ ల సంక్షేమం,హక్కుల సాధనే ధ్యేయంగా జే ఏ సీ పని చేస్తుందన్నారు. జామలుల్లా,శరత్ యాదవ్ , ఎన్.లక్ష్మణ్ లు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జర్నలిస్ట్ లపై దాడులు,వేధింపులను అరికట్టెందుకు అమలు చేసిన జీ ఓ ఎం ఎస్ నెంబర్ : 84/2016ను ప్రభుత్వం కొనసాగించాలని డిమాండ్ చేశారు.అనంతరం మనుబోలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ నూతన కార్యవర్గం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మనుబోలు మండలం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షుడుగా జగదీష్ బాబు ఉపాధ్యక్షులుగా సురేష్ బాబు సుధాకర్ ప్రధాన కార్యదర్శిగా జయకర్ బాబు సంయుక్త కార్యదర్శులుగా శంకర్ గౌస్ బాషా భాష ఆర్గనైజషన్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి కోశాధికారిగా రఫీ కార్యవర్గ సభ్యులు రవీంద్ర సుబ్రహ్మణ్యం కుమార్ శర్మ శ్రీనివాసులు సాయి శ్రీనివాసులు లను ఎన్నుకొన్నారు.అనంతరం డివిజనల్ అసోసియేషన్ మరియు జె ఏసీ నాయుకులు నూతన కమిటీని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాచలం(ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి, భద్రాచలం కరకట్ట నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయవలసిందిగా కోరిన మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ, భద్రాచలం మ్మెల్యే తెల్లం వెంకట్రావు, పినపాక మ్మెల్యే పాయం. వెంకటేశ్వర్లు. ప్రతి సంవత్సరం గోదావరి వరదల కారణంగా భద్రాచలం పట్టణం మరియు చుట్టు పక్కల గ్రామాలు ముంపుకు గురి అవుతున్నాయని, ఈ ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం గోదావరికి ఇరువైపులా కరకట్ట నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం వద్ద గోదావరి నదికి ఇరువైపులా కరకట్ట నిర్మాణం కోసం 4000 కోట్ల రూపాయలు త్వరలోనే మంజూరు చేస్తాం అన్నారు.

# అమీన్పూర్ తహాశీల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

**లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన ధరణి ఆపరేటర్,జూనియర్ అసిస్టెంట్**



అమీన్ పూర్ ( ప్రశ్నన్యూస్) సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ ఎమ్మార్వో కార్యాలయంలో ధరణి ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న చాకలి అరుణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న మన్నె సంతోష్ అనే వ్యక్తులు ఫిర్యాదు దారుడి నుండి 30 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఫిర్యాదుదారుడు వెంకటేశం యాదవ్ చెప్పిన వివరాల ప్రకారం చనిపోయిన తన మామయ్య ఈశ్వరయ్య పేరు మీద ఉన్న 1.28 ఎకరాల భూమిని ధరణి పోర్టల్ లో తన అత్తమ్మ మల్లెల జయమ్మ పేరుపైకి మార్చడానికి ధరణి ఆపరేటర్,జూనియర్ అసిస్టెంట్ లు 30వేల రూపాయలను డిమాండ్ చేస్తున్నట్టుగా ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులకు ఫిర్యాదు దారుడి నుండి ఇద్దరూ లంచం తీసుకుంటూ ఉండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. అరుణ్ కు చెందిన టి ఎస్15 ఎఫ్ బి 5102 గల బెలెనో కారు లో నుంచి ఏసీబీ అధికారులు లంచం మొత్తం రికవరీ చేసి రసాయన పరీక్షలు చేయగా పాజిటివ్ అని తేలింది. ధరణి ఆపరేటర్ అరుణ్,జూనియర్ అసిస్టెంట్ మన్నె సంతోష్ ను అరెస్ట్ చేసి ఏసీబీ కోర్టులో హాజరుపరుచనున్నట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు.

# ప్రతి సాధారణ వాస్కులర్ ప్రొసీజర్లు, శస్త్రచికిత్సలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)వాస్కులర్ వ్యాధులు అంటే ప్రసరణ వ్యవస్థ లేదా రక్త నాళాల వ్యవస్థను ప్రభావితం చేసే పరిస్థితులు ఉంటాయి. ఈ వాస్కులర్ వ్యాధులు ధమనులు, సిరలు మరియు శోషరస నాళాల నుండి రక్త ప్రసరణను ప్రభావితం చేసే రక్త రుగ్మతల వరకు ఉండవచ్చు. కణజాలాల నుండి వ్యర్థాలను తొలగించే మరియు శరీరం అంతటా ఆక్సిజన్ మరియు పోషకాలను తీసుకువెళ్లే రక్త నాళాలపై వాస్కులర్ వ్యాధులు సాధారణంగా ప్రభావితం చూపుతాయి. ఫలకం (కొవ్వు, కొలెస్ట్రాల్తో తయారైనది) సిరలు లేదా ధమనుల లోపల రక్త ప్రవాహాన్ని అడ్డుకుంటుంది లేదా నెమ్మదిస్తుంది కాబట్టి సాధారణ వాస్కులర్ సమస్యలు కొన్ని తలెత్తుతాయి. మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉండటానికి, మంచి వాస్కులర్ ఆరోగ్యాన్ని కలిగి ఉండటం చాలా ముఖ్యం. మంచి వాస్కులర్ ఆరోగ్యం మరింత ఆక్సిజన్ కోసం కార్బన్ డయాక్సైడ్ను మార్పిడి చేయడానికి సిరల ద్వారా ఊపిరితిత్తులకు రక్తాన్ని తిరిగి అందించడంలో సహాయపడుతుంది. రక్త నాళాలకు ఏదైనా నష్టం జరిగితే రక్తం సాధారణంగా ప్రవహాన్ని నిరోధించవచ్చు, దీని వలన తేలికపాటి స్పైడర్ సిరలు ప్రాణాంతక అంతర్గత రక్తస్రావం లేదా స్ట్రోక్ల వంటి వివిధ సమస్యలను కలిగిస్తాయి. జీవనశైలి మార్పుల ద్వారా చిన్న వాస్కులర్ వ్యాధులను సరిదిద్దవచ్చు, అయితే కొంతమందికి మందులు లేదా శస్త్రచికిత్స అవసరం కావచ్చు.

### వాస్కులర్ వ్యాధుల చికిత్స కోసం చేసే వాస్కులర్ సర్జరీల రకాలు

యాంజియోప్లాస్టీ, స్టెంటింగ్ ఈ ప్రొసీజర్లో, సర్జన్ కాథెటర్-గైడెడ్ బెలూన్ని ఉపయోగించి నారోగా (సన్నగా ఉన్న) ధమనిని తెరుస్తాడు. ఈ ప్రొసీజర్ కనిష్ట చొరబాటు ప్రొసీజర్తో కూడి ఉంటుంది. ఈ ప్రొసీజర్తో, కరోటిడ్ ఆర్టరీ వ్యాధి వంటి పరిస్థితులు అంటే గుండె నుండి మెదడుకు ఆక్సిజన్తో కూడిన రక్తాన్ని తీసుకువెళ్లడానికి బాధ్యత వహించే రక్త నాళాలు సన్నగా అయిపోతాయి పరిధీయ ధమని వ్యాధి యొక్క మరొక పరిస్థితి, ఇందులో ఆక్సిజన్ ఉన్న రక్తాన్ని కాళ్ళు మరియు చేతులకు తీసుకువెళ్ళే రక్త నాళాలు సన్నగా, ఇరుకుగా మారతాయి. అథెరెక్టమీ: ఇది రక్తనాళాల నుండి ఫలకాన్ని కత్తిరించడానికి మరియు తొలగించడానికి అనుమతించే ఒక ప్రత్యేకమైన కాథెటర్ను బ్లాక్ అయిన ధమనిలోకి చొప్పించే మరొక చిన్నపాటి ప్రవేశ ప్రొసీజర్, ఈ పద్ధతిని పరిధీయ ధమని వ్యాధులతో బాధపడుతున్న రోగులకు చికిత్స చేయడంలో కూడా ఉపయోగించవచ్చు. ఆర్టెరియోవెనస్ (ఎవి) ఫిస్టులా: ఈ ప్రొసీజర్లో ముంజేయిలోని సిర నేరుగా ధమనికి అనుసంధానించబడి, సిరను బలంగా మరియు వెడల్పుగా చేస్తుంది మరియు డయాలసిస్ అవసరమయ్యే మూత్రపిండ వైఫల్యంతో బాధపడుతున్న రోగులకు సులభంగా యాక్సెస్ చేయబడుతుంది. ఆర్టెరియోవెనస్ (ఎ వి) గ్రాఫ్ట్: ఇది డయాలసిస్ కోసం యాక్సెస్ పాయింట్ను సృష్టించే ఎవి ఫిస్టులా ప్రొసీజర్ చాలా పోలి ఉంటుంది. ఈ రకమైన ప్రొసీజర్లో సింథటిక్ ట్యూబ్ను ఉపయోగించి శస్త్రచికిత్స ద్వారా ధమనిని సిరకు కనెక్ట్ చేయడం కూడా ఉంటుంది. ఓపెన్ అబ్డామినల్ సర్జరీ: బృహద్ధమని అనూరిజం లేదా బృహద్ధమని అడ్డంకిని సరిచేయడానికి, ఈ శస్త్రచికిత్సలో పొత్తికడుపు గుండా వెళ్ళే ప్రదేశంలో చిన్న కోత పెట్టడం జరుగుతుంది. సమస్య ఉన్న ప్రాంతం చుట్టూ రక్త ప్రవాహాన్ని మళ్లించడానికి వాస్కులర్ సర్జన్ బృహద్ధమనిలోకి గ్రాఫ్ట్ను ఏర్పాటు చేసిన సందర్భాలు ఉన్నాయి. థ్రోంబెక్టమీ: ఈ ప్రొసీజర్లో సిర లేదా ధమని నుండి రక్తం గడ్డకట్టే సమస్య తొలగించబడుతుంది. గడ్డకట్టిన రక్తం ఊపిరితిత్తులకు లేదా మెదడుకు వెళ్లి, స్ట్రోక్కు దారితీసినప్పుడు - ప్రాణాంతక సమస్యలను నివారించడం ద్వారా సరైన రక్త ప్రవాహాన్ని పునరుద్ధరించడంలో ఈ ప్రొసీజర్ సహాయపడుతుంది. అలాంటప్పుడు, యాంజియోప్లాస్టీ మరియు స్టెంటింగ్ కూడా చేయవచ్చు. వాస్కులర్ బైపాస్ సర్జరీ: బైపాస్ గ్రాఫ్టింగ్ అనేది దెబ్బతిన్న నాళాన్ని దాటవేసే రక్త ప్రవాహానికి ప్రత్యామ్నాయ ఛానెల్ని సృష్టించడంపై దృష్టి పెడుతుంది. ఈ శస్త్రచికిత్స కింద వెన్నుపూస వ్యాధి, పెరిఫెరల్ ఆర్టరీ వ్యాధి, మూత్రపిండ వాస్కులర్ వ్యాధి మరియు మెసెంటెరిక్ వాస్కులర్ వ్యాధి ఉన్న రోగులు మెరుగైన రక్త ప్రవాహం, దెబ్బతిన్న నాళాన్ని దాటవేసే రక్త ప్రవాహానికి ప్రత్యామ్నాయ ఛానెల్ని సృష్టించడం ద్వారా తగ్గిన లక్షణాలతో ప్రయోజనం ఉంటుంది. ఓపెన్ కరోటిడ్ ఫెమోరల్ ఎండార్టెరెక్టమీ: ఈ ప్రొసీజర్లో కాళ్లు లేదా మెదడులకు రక్తాన్ని అందించే ధమనుల లోపలి లైనింగ్ లోని ఫలకాన్ని శస్త్రచికిత్స ద్వారా తొలగించడం జరుగుతుంది. ఈ ప్రత్యేక శస్త్రచికిత్ మితమైన మరియు తీవ్రమైన ప్రతిష్టంభన ఉన్న సందర్భాలలో నిర్వహిస్తారు. ఈ శస్త్రచికిత్సలు జీవితాన్ని మెరుగుపరుస్తాయి, అప్పుడప్పుడు నొప్పిని తగ్గించవచ్చు మరియు కదలికను పెంచుతాయి మరియు తీవ్రమైన వాస్కులర్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తులకు సహాయం చేయడంలో ఇది కీలకంగా ఉంటుంది. రోగులు వారి పరిస్థితి ఆధారంగా కోలుకోవడానికి 1-2 వారాలు అవసరం కావచ్చు మరియు ఇది పెద్ద శస్త్రచికిత్స అయితే, రోగులు కోలుకోవడానికి చాలా సమయం పట్టవచ్చు.



డాక్టర్ సంజీవరావు

ఎంబిబిఎస్ (డిఎన్ బి) జనరల్ సర్జన్

అపోలో స్పెక్ట్రా హాస్పిటల్,

హైదరాబాద్.

# సుప్రీంకోర్టు తీర్పుతో హర్షం వ్యక్తం చేసిన దళితులు

**- పిడమర్తి రవి - బూదాల బాబురావు**



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ పై ఇచ్చిన సంచలన తీర్పును నేషనల్ దళిత సంక్షేమ సంఘం స్వాగతిస్తుందని, ఈ తీర్పు ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రిలు ఇంప్లిమెంట్ చేసుకోవచ్చని సుప్రీం కోర్టు తీర్పు ఎల్లడించడాని స్వాగతిస్తున్నామని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మాదిగ జేఏసీ చైర్మన్ పెడమర్తి రవి, నేషనల్ దళిత సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు బూదాల బాబురావు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం మాదిగ సంఘాల నాయకులు తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గద్ద యాదయ్య తెలంగాణ తల్లిదండ్రు రాష్ట్ర అధ్యక్షులు బచ్చల కూర బాలరాజు బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్ల సురేష్ తదితరులు పాల్గొని సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తూ మాదిగలకు ఆ రాష్ట్రాలకు చేసుకునే అధికారాన్ని ఇచ్చిన సుప్రీం కోర్టు ఏడు మంది న్యాయమూర్తులుతో కూడిన తీర్పును స్వాగతిస్తూ మాదిగ సంఘాలు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సమావేశమై సుప్రీం కోర్ట్ తీర్పును పార్లమెంట్లో చట్టబద్ధత కల్పించాలని చట్టబద్ధత కల్పిస్తే ఆ ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి చెందుతుందని నేషనల్ దళిత సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు బూదాల బాబురావు పేర్కొన్నారు.

# మల్లన్న సేవలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

శ్రీశైలం (ప్రశ్న న్యూస్)శ్రీశైల మల్లికార్జున స్వామి భ్రమరాంబ అమ్మవార్ల దర్శనార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కు శ్రీశైలం విచ్చేసిన సందర్భంగా ముందుగా ఆలయ మర్యాదల ప్రకారం శ్రీశైల శాసన సభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి, దేవస్థానం ఈఓ పెద్ది రాజు, ఏఈఓ హరిదాసు,, ఈ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, జల వనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా,నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి, డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, పాణ్యం ఎమ్మెల్యే చరిత రెడ్డి, డిఐజీ కే ప్రవీణ్ కుమార్ జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా స్వాగతం పలకడం జరిగింది. అనంతరం స్వామి అమ్మ వార్లను ఆలయ రాజగోపురం ద్వారా ప్రత్యేక దర్శనం ద్వారా నారా చంద్రబాబు దర్శించుకోవడం జరిగింది. ప్రత్యేక దర్శనం



అనంతరం ఆలయ సాంప్రదాయం ప్రకారం శేష వస్త్రాలు,లడ్డు ప్రసాదాలు, వేద పండితుల ఆశీర్వాదాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వెంట ఏపీ అరో ఓ శివారెడ్డి మరియు పిఆర్ ఓ శ్రీనివాసులు అధికారి లు, వేద పండితులు పలువురు అధికారులు పాల్గొనడం జరిగింది. ఈ



సందర్భంగా శ్రీశైలం ప్రాజెక్టు పరిశీలన అనంతరం కృష్ణా నదికి జల హారతి నిచ్చి కృష్ణమ్మకు చీరె సారె నీటిలో వదిలి వాయనం సమర్పించారు.

# బాలానగర్ డివిజన్ లో కుక్కల బారి నుండి చర్యలు తీసుకోవాలి

**-సీపీఎం మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలో ఏరియాలో విధి కుక్కల సైర విహారం చేస్తున్నా జీహెచ్ఎంసీ పట్టించుకోవడం లేదని సీపీఎం బాలానగర్ మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాలానగర్ 120 డివిజన్ లోని రాజుకాలనీలో ఒకేరోజు 15 మంది ని గంట వ్యవధిలో వీధి కుక్కలు దాడిచేడడంతో చిన్నారులు గాయాల పాలయ్యారు. దీంతో స్థానిక ప్రజలు మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ లో విధి కుక్కల బెడద అధికంగా ఉండడంతో ప్రజలు రాకపోకలు సాగించాలంటే భయపడుతున్నారని, ముఖ్యంగా చిన్నారులు బయటకు వెళ్లాలంటే అంటే ప్రాణాలను అర చేతులో పెట్టుకోని బయటకు రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని, జిహెచ్ఎంసి సిబ్బంది వెంటనే స్పందించి కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని విధి కుక్కల బెడద లేకుండా చూడాలని అన్నారు.

# మహిళా సమాఖ్య లీడర్ల సేవలను గుర్తించి గౌరవ వేతనం ఇవ్వాలి

**- జీహెచ్ఎంసీ యుసిడీ ప్రాజెక్టు డైరెక్టర్ సౌజన్య, జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు వినతిపత్రం అందజేస్తున్న సమాఖ్య లీడర్లు**

కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అర్బన్ కమ్యూనిటీ అర్బన్ డెవలప్మెంట్ (యుసిడి) ప్రాజెక్ట్ డైరెక్టర్ సౌజన్య, జీహెచ్ఎంసీ కమిషనర్ అపూర్వ చౌహాన్ లు సమైక్య లీడర్లకు గౌరవ వేతనం అందజేయాలని సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ డిమాండ్ చేశారు. కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ పరిధిలోని జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ గురువారం మహిళా సమాఖ్య లీడర్లు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయు మేడ్చల్ మల్కాజిగిరి



జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గత 25సం.గా సమాఖ్య ప్రెసిడెంట్లుగా పని చేస్తూ అటు జీహెచ్ఎంసీ ఇటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళుతున్న సమాఖ్య లీడర్లను గుర్తించి వారికి గౌరవ వేతనం జీహెచ్ఎంసీ నుండి ఇవ్వాలని



జోనల్ కమిషనర్ ను కోరారు. సమాఖ్య లీడర్లను కార్మికులుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో గణిత, సంతోషి, అనంత లక్ష్మీ, మధులత, చంద్రకళ, శోభ రాణి, సునంద, దేవి, రోజా, స్వరూప, అనిత, శ్రీదేవి, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ముఖ్యమంత్రి మహిళల పట్ల అగౌరవ వ్యాఖ్యలను ఖండించిన కార్పొరేటర్లు

**- శ్రీనివాసరావు, పగడాల శిరీష బాబు రావు**



కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) మహిళా ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కెపిహెచ్బి డివిజన్ లోని టెంపుల్ బస్టాండ్ వద్ద ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, కార్పొరేటర్ పగడాల శిరీష బాబు రావు, బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, నాయకులు కార్యకర్తలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా సీనియర్ నాయకులైన సబితా ఇంద్రారెడ్డిని అవమానపరచే విధంగా మాట్లాడడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహంకార పూరిత ధోరణికి నిదర్శనమని, గడిచిన తొమ్మిది నెలల కాలంగా ఢిల్లీ పర్యటన తప్ప తెలంగాణ అభివృద్ధికి ఎక్కడా దోహదపడే అంశాలు లేవని, ఇవన్నీ కూడా తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, ఇప్పటికైనా తెలంగాణ అభివృద్ధిపై దృష్టి పెట్టి ప్రజలకు సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందించాలని సూచించారు

# జీతాలు ఈఎస్ఐ, పిఎఫ్ సక్రమంగా ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయిస్తున్న కాంట్రాక్టర్ ను తొలగించాలి

**- డిఎంఈ సర్క్యులర్ ప్రకారం 70 మంది వర్కర్లకు గాను 50 మందితో పని సరిపెడుతున్న కాంట్రాక్టర్ యొక్క నిలువు దోపిడినీ అరికట్టాలి**

**- జీతాలు జి ఓ ప్రకారం చెల్లించాలి**

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ ఐ టి యు సి ఎం.నరసింహ ఆరోపణ**

గద్వాల (ప్రశ్న న్యూస్) హాస్పిటల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు శానిటేషన్ సెక్యూరిటీ కార్మికుల జీతాలు జీవో ప్రకారం చెల్లించాలని మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ అన్నారు జిల్లా హాస్పిటల్ కార్మికుల యొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వర్కర్ల పై కాంట్రాక్టర్ వారి యొక్క సూపర్ వైజర్ చేస్తున్న అన్యాయం పైన ఆగ్రహం







వెలిబుచ్చారు, హాస్పటల్ లో 220బెడ్లకు 100 మంది వర్కర్స్ పనిచేయాల్సి ఉన్న 50 మందితోటే పని చేయిస్తూ ఇబ్బందులు కలిగిస్తున్నారని విమర్శించారు కాంట్రాక్టు అగ్రిమెంట్ ప్రకారం 140 బెడ్లకు అనుమతి ఉన్నాకూడా ఇంకా 20మంది వర్కర్లను పెంచుకో కుండా అన్ని విధాలుగా ఉన్న వారితో వెట్టి చాకిరీ దోపిడి చేయిస్తూ వర్కర్ల పైన దౌర్జన్యం చేస్తున్నారని విమర్శించారు వెంటనే కాంట్రాక్టర్ ను తొలగించి డి ఎం ఈ ప్రకారం 220 బెడ్లకు 100మంది వర్కర్లను పెట్టుకునేందుకు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిట్టనిలువునా వర్కర్లను ఇబ్బందులకు గురిచేస్తున్న ఇలాంటి కాంట్రాక్టర్లను భవిషత్ లో తీసుకోకుండా కార్మికులకు సరైన జీతాలు భద్రత కల్పించే కాంట్రాక్టర్లకు మాత్రమే టెండర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు జిల్లా హాస్పిటల్ కార్మికుల పెండింగ్ జీతాలు, వర్కర్ల తొలగింపు వంటి సమస్యల పై కాంట్రాక్టర్ కు వ్యతిరేకంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వెంకటస్వామి కార్మిక నాయకుడు వెంకట్రామిరెడ్డి పర్ష చామంతి లక్ష్మణ్, మతిన్ భాష వెంకటేశ్వరీ తదితరుల తోపాటు సెక్యూరిటీ శానిటేషన్ పెసెంట్ కేర్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు

# మృతురాలి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన

## జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు

గట్టు(ప్రశ్న న్యూస్) బలిగెర గ్రామానికి చెందిన గంగాధర్ గారి తల్లి అంగడి తాయమ్మ అనారోగ్యంతో మృతి చెందింది వెంటనే విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో నూర్ పాషా రాజు నాయుడు పొగాకు ఈరన్న మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాము

**ఎస్సీ వర్గకరణకు ముందునుంచే బీజేపీ పార్టీ కేంద్ర ప్రభుత్వం మద్దతు**

**దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు జాన్**



గద్వాల జిల్లా (ప్రశ్న న్యూస్) భారత రాజ్యాంగంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పొందుపర్చిన ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు, మాదిగ ఉప కులాలు అందుకోవడంలో నష్టపోయారని గురువారం సుప్రింకోర్టు ఎస్సి వర్గీకరణపై ఇచ్చిన చారిత్రాత్మక మైన తీర్పు తో ఎన్నో ఏళ్ల నుంచి మాదిగ మాదిగ ఉపకులాల పోరాటం వారి కృషి ఫలించిందని దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ తెలిపారు గత ముప్పై ఏళ్ల నుండి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ ఎస్సి వర్గీకరణపై పోరాటం చేస్తున్న విషయం తెలిసిందే అనీ ఈ ఎస్సి వర్గీకరణ అంశం పైన బీజేపీ పార్టీ కేంద్రప్రభుత్వం మద్దతు తెలపడంతోనే సుప్రింకోర్టులో వర్గీకరణపై సానుకూలంగా తీర్పు వచ్చిందని అందుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణా వచ్చినప్పుడు ప్రత్యక్షంగా మాదిగ మాదిగ ఉపకులాలకు న్యాయం జరిగే విధంగా చూస్తానని మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని వారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఇందుకు మాదిగ మాదిగ ఉపకులాల తరుపున మందకృష్ణ మాదిగకు మరియు తెలంగాణా బీజేపీ పార్టీకి, ఎస్సి వర్గీకరణ అంశం తన భుజాలపైన వేసుకొని మందకృష్ణకు మద్దతుగా నిలిచిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి మాదిగ మాదిగ ఉప కులాల సామాజిక వర్గం రుణపడి వుంటుందని ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాము అని జాన్ తెలిపారు తెలిపారు

# ఎస్సీ ఏ బి సి డిలుగా వర్గీకరించాలి



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** సుప్రీంకోర్టు ఎస్సి వర్గీకరణ కు అనుకూలంగా తీర్పు వెలువడంతో యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పులా మాలలు వేసి స్వీట్లు పంచడం జరిగింది.నాయకులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల సుదీర్ఘంగా మాదిగ మాదిగఉపకులాలు అందరూ కలసి మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సి లను ఏ బి సి డి లుగా వర్గీకరణ చేయాలని ఎన్నో పోరాటాలు నిరసనలు ధర్నాలు రాస్తోరోకోలు చేశామన్నారు చివరికి జేలు జీవితాలు అనుభవించమని అన్నారు. ఎన్నోరోజుల పోరాట ఫలితమే సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ 3వ వార్డు కౌన్సర్ బూడిద సురేందర్ మాదిగ జిల్లా కార్యదర్శి బూడిద జానీ మాదిగ మండల అధ్యక్షులు సుంచు ప్రేమ్ మాదిగ పట్టణ అధ్యక్షులు ఆకారపు లక్ష్మీ నారాయణ మాదిగ సీనియర్ నాయకులు గుర్రం మహేందర్ మాదిగ గుడెపు మధు మాదిగ నర్సింగ్ మాదిగ మటూరి శివ మాదిగ మటూరి నవీన్ మాదిగ సుంచు బాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# విమాన గోపురానికి బంగారి తాపడం



యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఐనయాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ విమాన గోపుర బంగారు తాపడము నిమిత్తం రాంరెడ్డి, అనూరాధ దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు తమ మొక్కులో భాగముగా శ్రీ స్వామి వారి దివ్య విమాన గోపురమునకు బంగారు తాపడము నిమిత్తము 0.500.000 గ్రాములు అయిదువందల గ్రాముల బంగారము ఆలయ ఈవో ఎ. భాస్కర్ రావు అందజేసియున్నారు. రామ్ రెడ్డి అనురాధ దంపతులకు భువనగిరి నియోజకవర్గం బిఐ ఆర్ఎస్ పార్టీ నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి స్వామివారి ఆశీర్వాదం మంటపం దగ్గర దంపతులకు సన్మానం మెమొంటో అందజేశారు తదుపరి కుటుంబ సభ్యులు స్వామి వారి దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

# ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పై తప్పుడు ఆరోపణలు చేస్తే ఖబర్దార్

**- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బంధారపు బిక్షపతి గౌడ్**



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** యాదగిరిగుట్ట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ అఫీస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దేవస్థాన ఉద్యోగులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ని కలిసి బదిలీలను అపాలని కోరారు. మానవత దృక్పథంతో దేవస్థానం ఉద్యోగుల పిల్లల చదువుల కొరకై ,6 నెలలు బదిలీలను అపాలని అసెంబ్లీలో దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ గారిని కోరారు.ఈ విషయంపై ప్రతిపక్షాలు బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.ఆధారాలు ఉంటే మీరు రేపు లక్ష్మీ నరసింహస్వామి పాదాల వద్దకు రావాలని సవాల్ విసిరారు.బిఆర్ఎస్ పార్టీ బదిలీల గురించి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేసారు. మీ పదేండ్ల పాలనలో రిటైర్డ్ అయిన ఈవో ని ఓన్లీ కమీషన్ల కోసం పెట్టుకున్న చరిత్ర మీ పార్టీది.మానవత దృక్పథంతో చేసిన మంచి పనికి కూడా తప్పుడు ఆరోపణలు చేయడం మీ వంకర బుద్ధికి నిదర్శనం అని అన్నారు. ఇంకొక్కసారి ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి భరత్ గౌడ్, ఎరుకల మహేందర్ గౌడ్,శ్రీధర్ గౌడ్, ముక్కెర్ల మల్లేష్, గుండు నరసింహ, పన్నీర్ భరత్,గౌలిగర్ రాజేష్, కొకుంట్ల శేఖర్, పల్లెపాటి మహేష్, బాల్ రెడ్డి,గుడ్ల నరేష్ కుమార్,పల్లెపాటి శ్రీను, వీరస్వామి, నరసింహ, రాజు, పల్లపు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లను తీసుకొచ్చిన ఘనత టీడీపీదే

**- తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు**









**ఓజిలి (ప్రశ్న న్యూస్)** సామాజిక భద్రతపేరిట పింఛనలను ప్రారంభించింది నాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని పింఛన్ల కార్యక్రమం తీసుకొచ్చిన ఘనత టీడీపీదే అని ఓజిలి మండలం వ్యాప్తంగా ఇవాళ ఒక పండుగ వాతావరణం కనిపిస్తోందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు తెలిపారు. ఓజిలి మండల కేంద్రము లోని ఎన్ ఆర్ ఎస్ కాలనీలో, ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, లో మానమల గ్రామంలో మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు అధ్యక్షతన తేదేపా సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి అధ్వర్యంలో పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.ఆనంతరం వారి చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేశారు. ముందుగా మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు కి,సీఎం నారా చంద్రబాబు నాయుడుకి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కి,మాజీ ఎంపీ సులూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూఅప్పట్లో మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు రూ. 35తో పింఛనను ప్రారంభించారని గుర్తు చేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు వాటిని రూ. 4వేలు చేశారని పేర్కొన్నారు. చంద్రబాబు ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రూ. 3వేల పింఛనను రూ. 4వేలు చేశారని తెలిపారు. ఈ పింఛన ద్వారా లక్షలాది మందికి ఊరట కలుగుతుందన్నారు. గురువారం ఓజిలి మండల కేంద్రము లోని ఎన్ ఎస్ ఆర్ కాలనీ, బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, లో తనచేతులమీదుగా పింఛనపంపిణీని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం నారా చంద్రబాబు నాయుడు కట్టుబడి ఆ మాట ప్రకారంగా 4వేల రూపాయలు అందించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుంది అన్నారు.ప్రతి ఒక్కరి కళ్లలో ఇవాళ ఆనందం కనిపిస్తోందని అన్నారు. 35 రూపాయల నుంచి 4000 వరకు పింఛన్లు తీసుకెళ్లింది టీడీపీ ప్రభుత్వమేనన్నారు. గత ప్రభుత్వంలో అర్హత లేకుండా చాలామంది పింఛన్ తీసుకున్నారన్నారు. అర్హత ఉన్న చాలామందికి పింఛన్లు తొలగించారన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్ అందుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, తేదేపా సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్,మైలం జయ చంద్ర రెడ్డి, మైలం మధుసూదన్ రెడ్డి,తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి నన్నూరు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ గోవిందయ్య, షేక్ ఖాదరవల్లిభాయ్, కాటూరు కోటేశ్వరరావు, షేక్ రఫీ, తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొండపోచమ్మ ప్రాజెక్ట్ నుండి తుర్కపల్లి మండలానికి నీటి విడుదలకు సిద్ధం



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** కొండపోచమ్మ ప్రాజెక్టు నుండి తుర్కపల్లి మండలానికి నీటిని విడుదల చేయాలని పలు గ్రామాల రైతులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ని కోరగా గురువారం అసెంబ్లీ లో సంబంధిత నీటి పారుదల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడారు రైతుల కోసం కొండపోచమ్మ ప్రాజెక్టు ద్వారా త్వరితగతిన నీటిని విడుదల చేయాలని కోరారు.బిదీంతో మంత్రి సానుకూలంగా స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు.

# యాదగిరిగుట్టలో బిజెపి ఆందోళన



**యాదగిరిగుట్ట(ప్రశ్న న్యూస్)** యాదగిరిగుట్ట ఎందుకడుగుతారు ఆలయ ఉద్యోగులను బదిలీ చేయొద్దని అసెంబ్లీలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చేసిన వ్యాఖ్యలకు నిరసనగా యాదగిరిగుట్టలో బీజేపీ ఆందోళన చేపట్టారు.అంబేద్కర్ విగ్రహం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టి రోడ్డుపై రాస్తారోకో నిర్వహించిన బీజేపీ శ్రేణులు.ఆందోళనకు దిగిన బీజేపీ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు.నిరసనలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, స్థానిక బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ కు సుప్రీంకోర్టు అనుకూలంగా ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం

**- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ ను అమలుచేస్తాం అని అసెంబ్లీలో ప్రకటన**

**- ఇప్పటికే ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లకు కూడా వర్గీకరణ ను వర్తిపజేస్తాం అన్న ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు**

**- ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి**



**ఓయూ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అంశంలో సుప్రీంకోర్టు గురువారం స్పష్టమైన తీర్పు ను ఇచ్చింది. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమైనది ఈ తీర్పును స్వాగతిస్తున్నాం అని ఓయూ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి అన్నారు. సుప్రీంకోర్టు లో తీర్పు వెలువడిన వెంటనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అంశంపై మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జీల రాజ్యా%శీ%గ ధర్మాసనం ఇచ్చిన తీర్పును తెలంగాణ లో వెంటనే అమలు చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారు. అంతేకాకుండా తెలంగాణ లో ఇప్పటికే ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ల భర్తీలో కూడా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేస్తామని ప్రకటించడం సంతోషాదాయకం అని అన్నారు. దాదాపు ఇరవై సంవత్సరాల న్యాయమైన పోరాటం పలించిందన్నారు. ఈ తీర్పు పట్ల తెలంగాణ రాష్ట్రంలో ని ఎస్సీ విద్యార్థులు, యువకులు, విద్యావంతులు, మేధావులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పులిగంటి వేణు కాంగ్రెస్ నాయకులు, రాజు, శ్రీనివాస్, సాయి, రాము, ప్రశాంత్, మహేష్, ఆంజనేయులు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# చిట్టి దోశెలతో రోజుకు 10 వేలు

**అనంతపురం :** సాఫ్ట్ వేర్ ఉద్యోగులకు జీతాలు లక్షల్లో ఉంటాయి. అందుకే నేటి యువత సాఫ్ట్ వేర్ ఉద్యోగాలకు ఎగబడుతుంటారు. అయితే రోడ్డు పక్కన దోసెలు అమ్ముకునే ఓ మహిళ టెక్కీలే ఆశ్చర్యపోయేలా సంపాదిస్తుంది. రోజుకు రూ.10 వేలు వ్యాపారం చేస్తామని నర్సమ్మ అంటున్నారు. ఇందులో గొప్పేంటి అనుకుంటున్నారా? రోడ్డు పక్కన చిన్న షెడ్డులో మరో ఇద్దరు కుటుంబ సభ్యులతో కాకా హోటల్ నడుపుతూ.. రోజుకు రూ.10 వేల వ్యాపారం చేస్తున్నారంటే...గొప్పే కదా అంటున్నారు స్థానికులు. ఒకరిపై ఆధారపడకుండా ఆర్థిక స్వావలంబన సాధించాలనుకునే వారికి నర్సమ్మ ఆదర్శమే అంటున్నారు.సత్యసాయి జిల్లాలోని కదిరికి సమీపంలోని కూటగుళ్ల గ్రామంలో నర్సమ్మ హోటల్ ఉంది. రోజుకు రూ.10 వేలు చొప్పున నెలకు దాదాపు రూ. 3 లక్షల వ్యాపారం జరుగుతుందని నర్సమ్మ తెలిపారు. కుటుంబ సభ్యుల సహకారంతో వ్యాపారం సాఫీగా సాగుతుందని అంటున్నారు. నర్సమ్మ హోటల్ లో వివిధ రకాల దోసెలు విక్రయిస్తారు. ఎగ్ దోసెలు రూ. 25 , సాధారణ దోసెలు రూ. 10 , కారం దోసెలు రూ.25 అందిస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం 7 నుంచి మధ్యాహ్నం వరకు అమ్మకాలు జరుగుతాయని నర్సమ్మ తెలిపారు. రోడ్డు పక్కనే కావడంతో వాహనదారులు, ప్రయాణికులు ఈ హోటల్ కు వస్తుంటారు. నర్సమ్మ హోటల్ దోసెల రుచి తెలిసిన స్థానిక కూలీలు, చిరు వ్యాపారులు, విద్యార్థులు అక్కడకు నిత్యం వస్తుంటారు. తక్కువ ఖర్చు, రుచికి అమోఘంతో నర్సమ్మ దోసెల కోసం క్యూ కడుతుంటారు. ఈ హోటల్ లో ఎగ్ దోసె ఫేమస్ అని నర్సమ్మ అంటున్నారు. సాధారణంగా ఒక దోసె తిందామని వచ్చిన వాళ్లు...ఆపకుండా లాగించేస్తారని అందుకే వ్యాపారం బాగా జరుగుతుందని నర్సమ్మ అంటున్నారు. తాను స్వయంగా తయారు చేసుకునే దోసె పిండి, రుచికరమైన చట్నీలు కారణంగానే కస్టమర్లు తరచూ వస్తుంటారని నర్సమ్మ తెలిపారు.చూసేందుకు చిన్న షెడ్డులో ఉన్న ఈ హోటల్ మధ్యాహ్నం వరకూ కస్టమర్లతో కిటకిటలాడుతుంటుంది. నర్సమ్మ హోటల్ లో చట్నీలకు ఓ ప్రత్యేక ఉంది. అల్లం చట్నీ, బొంబాయి చట్నీ, దాల్ చట్నీ అయితే సూపర్ అంటున్నారు కస్టమర్లు. ఎంత సంపాదించినా మూడు పూటలా భుక్తి కోసమే కదా, అందుకే తమ హోటల్ కు వచ్చే ప్రతి కస్టమర్ సంతృప్తి పరిచేలా దోసెలు తయారుచేస్తామని నర్సమ్మ అంటున్నారు. రోజుకు రూ.10 వేల వరకు వ్యాపారం జరుగుతుందని, అందులోనే మూడిపదార్థాల ఖర్చులు ఉంటాయని అంటున్నారు.

# జాతీయ పతాక నిర్మాత పింగళి వెంకయ్య - నేడు ఆయన జయంతి

జాతీయ పతాక నిర్మాత పింగళి వెంకయ్య ఆగస్ట్ 02, 1878లో కృష్ణా జిల్లా భట్ల పెనుమర్రులో ఆయన జన్మించారు. బొంబాయిలో సైనిక శిక్షణ పొంది ఆఫ్రికా వెళ్లారు. బోయరు యుద్ధంలో పాల్గొ ని తిరిగి వస్తూ అరేబియా, ఆఫ్ఘనిస్తాన్ పర్యటించారు. 1911-44 వరకు బందరు జాతీయ కళాశాలలో అధ్యా పకునిగా పనిచేశారు. మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో భూ గర్భ శాస్త్ర పరిశోధనలు చేసి డిప్లొమా పొందారు. 1924 నుండి 1944 వరకు నెల్లూరులో ఉండి మైకా గురించి పరిశోధనలు చేశారు.బొగ్గు వజ్రంగా మారే విధానాన్ని గురించి 'తల్లిరాయి' అనే పుస్తకం రాశారు. 1916లో 'భారతదేశమునకు ఒక జాతీయ పతాకం' అనే గ్రంథాన్ని ర చించారు. ఈ గ్రంథంలో సుమారు 30 రకాల పతాకాలను ప్రదర్శించారు. 1921లో బెజవాడ అఖిల భారత కాంగ్రెస్ మహాసభలు జరిగినప్పుడు గాంధీజీ ఆదేశానుసారం త్రివర్ణ పతాకాన్ని రూపొందించారు. గాంధీ సూచన మేరకు దానిపై రాట్నం గుర్తు చేర్చారు. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ సూచనమేరకు రాట్నం స్తానంలో అశోకచక్రం చేర్చబడింది. ఏప్రిల్ 13, 1936 నాటి 'యంగ్ ఇండియా' పత్రికలో గాంధీజీ పింగళి వెంకయ్య ని ప్రత్యేకంగా ప్రశంసించారు.

# డివైడర్ పైకెక్కిన ఆర్టీసీ బస్సు

**నిజామాబాద్** నిజామాబాద్-2 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఆర్మూర్ నుంచి నిర్మల్ వైపు వెళ్తుండగా మెండోరా మండలం పోచంపాడ్ జాతీయ రహదారిలో ఒక్కసారిగా డివైడర్ ఎక్కింది. దీంతో బస్సులోని ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని ప్రయాణికులు అంటున్నారు.

# రైఫిల్ షూటింగ్‌లో స్వప్నిల్‌కు కాంస్యం

**- 3కి చేరిన భారత్ పతకాల సంఖ్య**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) పారిస్ ఒలింపిక్స్ 2024లో భారత్ మూడో పతకం సాధించింది. షూటింగ్ విభాగంలో భారత షూటర్ స్వప్నిల్ కుసాలే కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఇప్పటి వరకు మను భాకర్ వ్యక్తిగతంగా ఒక పతకం, సరబ్ జీత్‌సింగ్‌తో కలిసి రెండో కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. ఇవాళ భారత్ మూడో పతకాన్ని కైవసం చేసుకుంది. పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్‌లో స్వప్నిల్ కుసాలే ఈ పతకాన్ని గెలుచుకున్నాడు. ఈ గేమ్‌లో కుసాలే ఫైనల్‌లో 451.4 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచాడు. ఒలింపిక్స్ 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్‌లో తొలిసారిగా భారత షూటర్ పతకం సాధించడం ఇక్కడ హర్షించదగ్గ విషయం. ఇప్పటివరకు షూటింగ్ ఈవెంట్లలో భారత్‌కు మూడు పతకాలు వరించాయి. ఇవాళ జరిగిన ఈవెంట్‌లో చైనాకు చెందిన లియు యుకున్ స్వర్ణ పతకం సాధించాడు. రెండో స్థానంలో ఉన్న ఉక్రెయిన్‌కు చెందిన కులిష్ సెర్హీ రజత పతకాన్ని గెలుచుకున్నాడు. స్వప్నిల్ కుసాలే విజయం అంత ఈజీగా సాగలేదు. ఒకానొక టైంలో స్వప్నిల్ కుసాలే 310.1 పాయింట్లతో ఐదో స్థానంలో ఉన్నాడు. చివరికి వచ్చేసరికి పట్టుదలతో స్టాండింగ్ సిరీస్ తర్వాత పుంజుకున్నాడు. మొదట మోకాళ్లపై కూర్చొని షూటర్ షూట్ చేస్తారు. ప్రోన్‌లో నేలపై పడుకుని షూటింగ్ చేస్తారు. ఇది కాకుండా షూటర్లు నిలబడి కూడా షూట్ చేయాల్సి ఉంటుంది. మహారాష్ట్రలోని కొల్హాపూర్ నుంచి వచ్చిన స్వప్నిల్ కుసాలే క్వాలిఫికేషన్ రౌండ్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు. ఈ షూటర్ క్వాలిఫికేషన్ రౌండ్‌లో 590 పాయింట్లు సాధించాడు. ఫైనల్‌లో కూడా అంచనాలకు మించి స్కోర్ చేసి భారత్‌కు మూడో పతకం సాధించాడు. ఇప్పటి వరకు షూటింగ్‌లో మాత్రమే భారత్‌కు మూడు పతకాలు వచ్చాయి. ఆ మూడూ కాంస్య పతకాలే.

# నల్లబ్యాడ్జీలతో సభకు వచ్చిన బీఆర్ఎస్ సభ్యులు

అరుస్తూ చెప్పారు. దీనిపై మాట్లాడేందుకు తమక అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. అయినా స్పీకర్ వాళ్లకు అవకాశం ఇవ్వలేదు. అసెంబ్లీ సమావేశాలు బుధవారం చాలా వాడీ వేడిగా సాగాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఒకలా సాగిన సమావేశాలు ఆ తర్వాత ఒక్కసారిగా వేడెక్కాయి. సబితా ఇంద్రారెడ్డి పేరు ప్రస్తావించకుండానే సీఎం రేవంత్ రెడ్డి చేసిన కామెంట్స్ పెను దుమారాన్నే రేపాయి. అక్కలను నమ్ముకుంటే జూబ్లీ బస్టాండ్‌లో అంటూ కేటీఆర్‌కు సలహా ఇవ్వడం వివాదానికి కారణమైంది. అయితే తాను ఎవరు పేరు ప్రస్తావించలేదని అనవసరంగా ఎవరికి వాళ్లే తమను ఉద్దేశించి అన్నారంటూ మొదట్లో చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి తననే టార్గెట్ చేశారని తనపై కక్ష సాధింపుల్లో భాగంగానే ఇలాంటి కామెంట్స్ చేశారని సభలో సబితా ఇంద్రారెడ్డి చెప్పడంతో కాంగ్రెస్ నేతలు కూడా విమర్శల ఘాటు పెంచారు. 2019లో రేవంత్ రెడ్డికి ఎంపీ టికెట్ వచ్చిన తర్వాత వెన్నుపోటు పొడి బీఆర్ఎస్‌లోకి వెళ్లారని ఆరోపించారు. తనను ప్రతిపక్ష హోదా కోల్పోయేలా చేసింది సబితా ఇంద్రారెడ్డి కాదా అని ప్రశ్నించారు భట్టివిక్రమార్క. సీతక్క సహా సభ్యులంతా సబితాను టార్గెట్ చేశారు. సీఎం, డిప్యూటీ సీఎంతోపాటు కాంగ్రెస్ నేతలు చేసిన కామెంట్స్‌పై బీఆర్ఎస్ సభ్యులు ఫైర్ అయ్యారు. అసలు మహిళా సభ్యులను కాంగ్రెస్ అవమానించదని ఆరోపించారు. సీఎం, డిప్యూటీ సీఎంకు మహిళలంటే గౌరవం లేదని నినాదాలు చేస్తూ స్పీకర్ పోడియాన్ని చుట్టుముట్టారు. ఈ గందరగోళం మధ్య ద్రవ్యవినిమయ బిల్లును సభ ఆమోదించుకుంది. అనంతర సభను స్పీకర్ వాయిదా వేశారు. కాంగ్రెస్ నేతలకు మహిళలంటే గౌరవం లేదని ఆరోపిస్తూ సీఎం, డిప్యూటీ సీఎం మహిళా సభ్యులకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. మిడియా పాయింట్ వద్దకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. వాళ్ల వ్యాఖ్యలకు నిరసనగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా రేవంత్, భట్టి విక్రమార్క దిష్టిబొమ్మలు దహనం చేశారు.

# ఇద్దరు అక్కలను అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ రాజకీయం

రేవంత్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆయన క్షమాపణ చెప్పాల్సిందేనంటూ శాసనసభ ఆవరణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. ఈ క్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, గంగుల కమలాకర్‌తో పాటు ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, అనిల్ జాదవ్‌లను పోలీస్ వాహనంలో స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో వారు 'సీఎం డౌన్ డౌన్' అంటూ నినాదాలు చేశారు. మరోవైపు, శాసనసభలో స్పీకర్ పోడియం ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన వీడియోలు లీక్ కావడంపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో వీడియోలు తీయాలంటే స్పీకర్ అనుమతి ఉండాలి. ఈ వీడియోలు సోషల్ మీడియాలో ప్రత్యక్షం కావడంతో ఆయన వీడియో తీసిన వారిపై చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# వయనాడ్‌లో పర్యటించిన రాహుల్, ప్రియాంక

వంతు ప్రయత్నం చేస్తున్నట్టు వివరించారు. యూడీఎఫ్ కూటమి తరపున అన్ని విధాలుగా సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్టు రాహుల్ గాంధీ ప్రకటించారు. తరచూ ఇలాంటి విపత్తులు తలెత్తడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని అన్నారు. ఈ ముప్పు నుంచి తప్పించుకోడానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. ముందు చూరల్‌మలలో ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన రాహుల్, ప్రియాంక అక్కడి నుంచి మెప్పడిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కి వెళ్లారు. అక్కడే రిలీఫ్ క్యాంప్‌లనూ సందర్శించారు. వీళ్లిద్దరితో పాటు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ అలప్పుజ ఎపీ కేసీ వేణుగోపాల్ ఉన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఉదయం 9.30 గంటలకు కన్నూర్ ఎయిర్‌పోర్ట్‌లో దిగారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో వయనాడ్‌కి చేరుకున్నారు. నేరుగా చూరల్‌మల్‌కి వెళ్లారు. అక్కడి బాధితులతో మాట్లాడి పరామర్శించారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి ఎంపీగా గెలుపొందారు రాహుల్ గాంధీ. ఈ సారి కూడా విజయం సాధించారు. అటు యూపీలోని రాయ్‌బరేలీ నుంచి కూడా పోటీ చేసి గెలిచారు. ఆ తరవాత వయనాడ్ ఎంపీ పదవికి రాజీనామా చేశారు. ప్రియాంక గాంధీ ఇక్కడి నుంచి పోటీ చేసే అవకాశముంది. ప్రస్తుత పరిస్థితులపై కేరళ ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్ష జరుపుతున్నారు. ఇప్పటి వరకూ ఈ విపత్తు కారణంగా 256 మంది ప్రాణాలు కోల్పోయారు. మందక్కై, చూరల్‌మల, అత్తమల గ్రామాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ విపత్తులో 200 మంది గాయపడినట్టు అధికారులు వెల్లడించారు. ఇప్పటి వరకూ ఆర్మీ వెయ్యి మందిని ప్రభావిత ప్రాంతాల నుంచి సురక్షితంగా వేరే చోటకు తరలించింది. 220 మంది గల్లంతు కాగా వాళ్ల ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు. మూడు రోజులుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

# అవినీతి, విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని నిర్వీర్యం చేశారు

### కాదు సేవకులం

తాము పాలకులం కాదని సేవకులం అని ప్రజలు గుర్తించాలని సీఎం చంద్రబాబు అన్నారు. కూటమి ప్రభుత్వంలో పరదాలు, చెట్లు నరకడాలు, బారికేడ్లు ఉండవని అన్నారు. ఎప్పటికప్పుడు ప్రజలు సమస్యలను తెలుసుకుంటూ వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. 'వైసీపీ హయాంలో ఇష్టానుసారంగా సహజ వనరుల దోపిడీ జరిగింది. ప్రజల ఆస్తులకు రక్షణగా ఉండాల్సిన వారే దోచుకున్నారు. సర్వే రాళ్ల కోసం రూ.700 కోట్లు ఖర్చు చేసి వాటిపై కూడా ఫోటోలు వేసుకున్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే 7 శ్వేతపత్రాలు విడుదల చేశాం. రాయలసీమను రతనాల సీమగా మార్చే బాధ్యతను నేను తీసుకుంటాను. అనంతపురం జిల్లాను సస్యశ్యామలంగా మారుస్తాం. పట్టు పరిశ్రమతో మంచి ఆదాయంతో పాటు ఉపాధి కల్పన జరుగుతుంది. టీడీపీ హయాంలో సాగునీటి కోసం రూ.68 వేల కోట్లు ఖర్చు చేశాం. కరువు జిల్లాలో కియా మోటార్స్ తీసుకొచ్చాం. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేసి నదులు అనుసంధానిస్తే కరువు అనేది ఉండదు. అనంత జిల్లాలో డ్రిప్ ఇరిగేషన్ అందుబాటులోకి తెస్తాం. పంటలకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకుంటాం. మడకశిరలో రూ.60 కోట్లతో రింగ్ రోడ్డు నిర్మిస్తాం. ఇక్కడ రెండు రిజర్వాయర్లు నిర్మిస్తాం. పరిశ్రమలు తెచ్చి యువతకు ఉపాధి కల్పిస్తాం. పేదలకు ఇంటి నిర్మాణానికి బాధ్యత తీసుకుంటాం. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షల ఆర్థిక సాయం చేస్తాం.' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### 96 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి

మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ 96 శాతం పూర్తైంది. గ్రామ, వార్డు సచివాలయాల కార్యదర్శుల ద్వారా ఒక్క రోజులోనే పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలని సర్కారు లక్ష్యంగా పెట్టుకుంది. సత్యసాయి జిల్లా గుండుమలలో సీఎం చంద్రబాబు లబ్ధిదారుల ఇంటికది వెళ్లి పింఛన్ అందించగా రాష్ట్రవ్యాప్తంగా ఆయా నియోజకవర్గాల్లో ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గురువారం సాయంత్రం 4 గంటలకు 96 శాతం పంపిణీ పూర్తైనట్లు అధికారులు వెల్లడించారు. అత్యధికంగా కృష్ణా జిల్లా, అత్యల్పంగా అల్లూరి జిల్లా పెన్షన్ల పంపిణీ జరిగినట్లు చెప్పారు.

# మృతదేహాలను చూసి వణికిపోతున్న డాక్టర్లు

పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందిస్తున్నారు. కొన్ని గుర్తు పట్టలేని మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు చేయడం మార్చురీల్లో భద్రపరచడం చేస్తున్నారు. ఇక ఆ మృతదేహాలను చూసి పోస్ట్ మార్టం చేసే డాక్టర్లే వణికిపోతున్నారు. తాజాగా ఓ డాక్టర్ తనకు ఎదురైన భయానక అనుభవాన్ని పంచుకున్నారు. అత్యంత దారుణమైన స్థితిలో ఉన్న మృతదేహానికి పోస్ట్ మార్టం చేయలేక తాను పారిపోవాలని అనుకున్నట్లు చెప్పడం పరిస్థితికి అద్దం పడుతోంది. వయనాడ్‌లో దారుణ స్థితిలో ఉన్న మృతదేహాలను చూసి వణికిపోతున్నట్లు క్షేత్రస్థాయిలో పోస్ట్ మార్టం చేస్తున్న డాక్టర్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొండ చరియలు విరిగిపడిన దుర్ఘటనలో ఛిద్రమైన మృతదేహాలకు పోస్టుమార్టం చేయలేక అక్కడి నుంచి ఎక్కడికైనా పారిపోవాలని అకున్నట్లు తాజాగా ఓ గవర్నమెంట్ డాక్టర్ వెల్లడించడం అక్కడ ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో అర్థం అవుతోంది. తాను ఎన్నో ఏళ్లుగా డాక్టర్ వృత్తిలో కొనసాగుతున్నానని ఎన్నో మృతదేహాలకు పోస్ట్ మార్టం నిర్వహించినా ప్రస్తుతం వయనాడ్‌లో పరిస్థితులు మాత్రం చాలా దారుణంగా ఉన్నాయని ఆ మహిళా డాక్టర్ వెల్లడించారు. ఒక మృతదేహం మొత్తం ఛిద్రమై చాలా భయంకరంగా ఉందని దీంతో రెండో మృతదేహాన్ని చూడలేకపోయినట్లు పేర్కొన్నారు. ఇక అది కూడా ఒక ఏడాది వయసు ఉన్న చిన్నారిది కావడంతో తాను భయపడినట్లు ఆమె చెప్పారు. అలాంటి మృతదేహాలు వయనాడ్ ఆస్పత్రికి వరుసగా వస్తూనే ఉన్నాయని వెల్లడించారు. ఆ మృతదేహాల్లో చాలా వరకు గుర్తించలేనంత దారుణంగా ఉండటం కలచివేస్తోందని ఆ మహిళా డాక్టర్ తెలిపారు. ఇక ఆ మృతదేహాలకు పోస్టుమార్టం చేయలేనని అనుకున్నానని అక్కడి నుంచి బాధితుల సంరక్షణ కేంద్రానికి పారిపోదామనుకున్నట్లు పేర్కొన్నారు. కానీ మరో ప్రత్యామ్నాయం లేక అక్కడే అలా మొత్తంగా 18 మృతదేహాలకు తాను పోస్ట్ మార్టం చేసినట్లు ఆ మహిళా తీవ్ర భావోద్వేగంతో మీడియాకు వెల్లడించారు. ప్రస్తుతం ఒక టీమ్ అక్కడ ఉండగా వివిధ ప్రాంతాల నుంచి ఫోరెన్సిక్, వైద్య బృందాలు కూడా ప్రమాద స్థలానికి చేరుకున్నాయని ఆమె తెలిపారు. అర్ధరాత్రి 11.30 గంటల వరకు విధులు కొనసాగించామని ఒకేరోజులో మొత్తం తమ డాక్టర్ల బృందం 93 మృతదేహాలకు శవపరీక్ష నిర్వహించినట్లు వెల్లడించారు. అయితే దారుణ స్థితిలో ఉన్న మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించడం అనేది ఎంతో సీనియర్ డాక్టర్లకు తీవ్ర ఇబ్బందిగా మారినట్లు చెప్పారు. మానసిక ఒత్తిడిలోనూ అవిశ్రాంతంగా డాక్టర్లు, వైద్యసిబ్బంది వయనాడ్‌లో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. మరోవైపు ప్రాణాలతో బయటపడిన బాధితులకు కౌన్సెలింగ్ ఇస్తున్నట్లు కేరళ ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ వెల్లడించారు.

# తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షత జరిగిన తెలంగాణ కేబినెట్ భేటీలో కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి తెలంగాణ మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనిపై విధివిధానాల ఖరారుకు కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నారు. రేషన్ కార్డులతో పాటు కొత్తగా ఆరోగ్యశ్రీ కార్డులను జారీ చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ధరణి పోర్టల్ పేరును మారుస్తూ తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఇక ధరణి స్థానంలో కొత్తగా భూమాత పేరులో సేవలు అందించనున్నారు. అదేవిధంగా జాబ్ క్యాలెండర్‌కు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. హైదరాబాద్‌లో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని గ్రామాలన్నింటినీ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో కలిపేందుకు సంబంధించిన అంశంపై కేబినెట్‌లో ప్రధానంగా చర్చ జరిగింది.

### తెలంగాణ కేబినెట్ నిర్ణయాలు

- కేరళలోని వయనాడ్ బాధితులకు ఆర్థిక సాయం చేయాలని తెలంగాణ కేబినెట్ భేటీలో నిర్ణయించారు. కొండచరియలు విరిగిపడ్డ ఘటనలో మరణించిన వారికి తెలంగాణ కేబినెట్ సంతాపం తెలిపింది.
- కొడంగల్‌లో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.
- కోదండరాం, అమీర్ అలీని గవర్నర్ కోట ఎమ్మెల్సీలుగా నియమించే అంశంపై కేబినెట్ భేటీలో మరోసారి చర్చించి, ఇందుకు సంబంధించిన ఫైల్‌ను తెలంగాణ గవర్నర్‌కు పంపించారు.
- జీహెచ్ఎంసీ పరిధిని ఔటర్ రింగు రోడ్డు వరకూ విస్తరించే అంశంపై మంత్రివర్గ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సబ్ కమిటీలో మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్ ఉండనున్నారు. జీహెచ్ఎంసీలో విలీనం చేసే మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలకు సంబంధించిన అంశాలను పరిశీలించి, అర్జీలను స్వీకరించి ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తుంది.
- గౌరవెల్లి ప్రాజెక్ట్‌కు రూ. 437 కోట్లు కేటాయిస్తూ తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.
- క్రికెటర్ మహ్మద్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇవ్వాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వారికి హైదరాబాద్‌లో 600 గజాల ఇంటి స్థలం కేటాయించాలని నిర్ణయం తీసుకున్నారు.
- జాబ్ క్యాలెండర్‌కు తెలంగాణ కేబినెట్ ఆమోదం. నేడు అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ విడుదల చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి.
- హైదరాబాద్ అభివృద్ధికి విదేశీ ద్రవ్య సంస్థల నుంచి రుణాలను సమకూర్చుకునే అంశానికి తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది.

వీలైనంత త్వరగా అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని మంత్రివర్గ సమావేశంలో పలువురు మంత్రులు అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఈ అంశంపై కేబినెట్ సబ్ కమిటీ నియమిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ కమిటీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనర్సింహ ఉండనున్నారు. కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించిన విధివిధానాలను ఈ సబ్ కమిటీ రూపొందిస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్ 1లో తెలంగాణ మంత్రిమండలి సమావేశం జరిగింది. సుమారు గంటన్నర పాటు ఈ సమావేశం కొనసాగింది.

# శ్రీశైలంలో డ్యామ్ ఉగ్రరూపం

శ్రీశైలం (ప్రశ్న న్యూస్) శ్రీశైలం జలాశయానికి సంబంధించిన డ్రోన్ వీడియోలు ఆకట్టుకుంటున్నాయి. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా శ్రీశైలం జలాశయం నిండు కుండలాగా మారింది. నీటిమట్టం బాగా పెరిగిపోతుండడంతో గత సోమవారం శ్రీశైలం ప్రాజెక్టు అధికారులు ముందుగా నాలుగు గేట్లను తెరిచి నీటిని విడుదల చేశారు. ఇప్పుడు నాలుగు రోజుల్లో మొత్తం 10 గేట్లను తెరిచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మొత్తం 12 గేట్లు ఉండగా ప్రస్తుతానికి 10 గేట్లను 10 అడుగుల మేర ఎత్తారు. 3,76,670 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు వదులుతున్నారు. శ్రీశైలం జలాశయానికి ప్రస్తుతం 3,95,162 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా అవుట్ ఫ్లో 4,36,902 క్యూసెక్కులుగా నమోదైంది. ఎడమ, కుడి గట్టు విద్యుత్ కేంద్రాల ద్వారా కూడా నీటిని దిగువకు వదులుతున్నారు. శ్రీశైలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన సందర్భంగా శ్రీశైలం డ్యామ్‌ను సందర్శించారు. కృష్ణమ్మకు జల హారతి పట్టారు. నిండుకుండలా ఉన్న శ్రీశైలం జలాశయాన్ని చూసి సీఎం చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. "ప్రాణికోటి జీవనాధారమైన జలాలను ఇచ్చే నదులని దేవతలుగా భావించి పూజించే సంప్రదాయం మనది. నిండుకుండలా ఉన్న శ్రీశైలం జలాశయం వద్ద క్రిష్ణమ్మకు జలహారతిని ఇవ్వడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. కావాల్సినంతగా కురుస్తున్న వర్షాలు రైతుల కళ్లలో ఆనందం నింపుతున్నాయి. ఇది రాష్ట్రానికి శుభసూచకం" అని చంద్రబాబు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

# ఇక్కడ న్యూయార్క్‌ను తలదన్నే సిటీ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి పునాది పడింది. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట్‌లో స్కిల్ యూనివర్సిటీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమిపూజ నిర్వహించారు. స్కిల్ యూనివర్సిటీకి సంబంధించిన బిల్లుకు శాసన సభలో ఆమోదముద్ర పడిన కొద్దిసేపటికే భూమిపూజ నిర్వహించారు. నెట్ జీరో సిటీ పరిధిలో ప్రతిపాదిత స్కిల్ వర్సిటీ తోపాటు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్, మోడ్రన్ స్కూల్, ప్రైమరీ హెల్త్ సెంటర్, కమ్యూనిటీ సెంటర్లకు కూడా సీఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అనంతరం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. "ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని, యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలన్న గొప్ప ఆశయంతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం. అభివృద్ధిలో భాగంగా ఇక్కడ మరో నగరాన్ని నిర్మించాలని నిర్ణయించాం. నగరం నిర్మాణం జరగాలంటే, విద్య, వైద్యం, ఉపాధి లాంటి మౌళిక వసతులు కల్పించాలి. అందుకే శాసనసభలో బిల్లును ఆమోదించి ఇక్కడ స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్, మోడ్రన్ స్కూల్, ప్రైమరీ హెల్త్ సెంటర్, కమ్యూనిటీ సెంటర్ లకు శంకుస్థాపన చేసుకున్నాం. ఆనాడు దేశంలో ఎడ్యుకేషన్, ఇరిగేషన్ కు జవహర్ లాల్ నెహ్రూ ప్రాధాన్యతనిచ్చారు. గోదావరి, కృష్ణా జలాలను హైదరాబాద్ కు తీసుకొచ్చింది కాంగ్రెస్. స్కిల్ యూనివర్సిటీ ద్వారా లక్షలాది మంది యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి సర్టిఫికేట్ అందించనున్నాం. శిక్షణతో పాటు ఉద్యోగాన్ని ఇచ్చేందుకు పలు కంపెనీలు ముందుకు వచ్చాయి. స్కిల్ యూనివర్సిటీలో అడ్మిషన్ వచ్చిందంటే ఉద్యోగం గ్యారంటీ మీ భవిష్యత్తు కోసం ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోంది. ఈ ప్రాంతం ఫ్యూచర్ సిటీగా మారబోతుంది న్యూయార్క్ నగరం కంటే అధునాతన నగరాన్ని ఇక్కడ నిర్మించబోతున్నాం. ఇక్కడ హెల్త్ టూరిజం హబ్, స్పోర్ట్స్ హబ్ ను అభివృద్ధి చేస్తాం. భూమి కోల్పోయిన పేదలకు నేను మాట ఇస్తున్నా, ఎవరూ అధైర్యపడొద్దు మీ భవిష్యత్ కు భరోసా కల్పిస్తాం. మీ పిల్లలకు నైపుణ్య శిక్షణ ఇప్పించి ఉద్యోగాలు కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. ఇక్కడి నుంచి ఎయిర్ పోర్టు వరకు 200 ఫీట్స్ రోడ్డు నిర్మాణం చేస్తాం మెట్రోను అందుబాటులోకి తీసుకొస్తాం. ఆనాడు ఔటర్ రింగ్ రోడ్డు రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చారు. ఇప్పుడు కోమటిరెడ్డి ఆధ్వర్యంలో రీజనల్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయబోతున్నాం. రీజనల్ రింగ్ రోడ్డు పనులను మూడు నెలల్లో ప్రారంభిస్తాం" అని అన్నారు.

# హిమాచల్ ప్రదేశ్‌నీ ముంచెత్తుతున్న వర్షాలు

షిమ్లా (ప్రశ్న న్యూస్) వయనాడ్‌లో కొండచరియలు విరిగి పడిన ఘటనలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. వందలాది మంది గల్లంతయ్యారు. ఈ విపత్తుతోనే సతమతం అవుతుంటే అటు హిమాచల్ ప్రదేశ్‌లోనూ ఇదే ముప్పు వెంటాడుతోంది. ప్రస్తుతం ఆ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. షిమ్లాలోని రామ్‌పూర్‌లో క్లౌడ్‌బరస్ట్ కారణంగా కుండపోత కురిసింది. ఈ కారణంగా దాదాపు 50 మంది గల్లంతయ్యారు. సమేజ్ ఖాడ్ వద్ద హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్ట్ వద్ద ఈ ప్రమాదం సంభవించిందని అధికారులు వెల్లడించారు. రెస్క్యూ టీమ్ రంగంలోకి దిగి గల్లంతైన వారి ఆచూకీ కనిపెట్టే పనిలో నిమగ్నమయ్యారు. ఈ క్లౌడ్ బరస్ట్ కారణంగా రహదారులపైనా ప్రభావం పడింది.

ఈ ప్రాంతంలోనూ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అటు మండీలోనూ ఇదే విపత్తు సంభవించింది. ప్రయాణం చేయడానికి వీల్లేని పరిస్థితులున్నాయని, పలు చోట్ల కొండ చరియలు విరిగి పడుతున్నాయని అధికారులు తెలిపారు. ఉత్తరాఖండ్‌లోనూ ఈ వర్షాలు తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ఈ వర్షాలకు ఇద్దరు బలి అయ్యారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎస్డీఆర్ఎఫ్) రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపడుతోంది. అర్ధరాత్రి ఒక్కసారిగా కుండపోత కురవడం వల్ల ఈ స్థాయిలో నష్టం వాటిల్లిందని స్పష్టం చేసింది. హరిద్వార్‌లో ఇద్దరు చిన్నారులు చనిపోయారు. 9 మంది గాయపడ్డారు. భారీ వర్షాలకు ఇంటిపైకప్పు కూలిన ఘటనలో ఈ చిన్నారులు మృతి చెందారు. ఇక్కడి పరిస్థితులపై ప్రధాని నరేంద్ర మోదీ ఆరా తీస్తున్నారు. అన్ని విధాలుగా సాయం అందించేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతానికి రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా కొనసాగుతోంది.

# గ్రేటర్ హైదరాబాద్ పరిధి పెంపు.?

కూడా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఔటర్ రింగు రోడ్డు లోపల ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, గ్రామ పంచాయతీలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ (జీహెచ్ఎంసీ)లో విలీనం చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు నేడు అసెంబ్లీలో తీర్మానం పెట్టి చర్చించనున్నారు. నగర శివారులోని ఏడు మున్సిపల్ కార్పొరేషన్లు, 20 మున్సిపాలిటీలను, 33 గ్రామ పంచాయితీలను జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు రెడీ అయ్యారు. ఇప్పటికే రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పురపాలక శాఖ, జీహెచ్ఎంసీల అధికారులతో నాలుగు నెలల క్రితమే సమీక్ష నిర్వహించారు. ఔటర్ రింగు రోడ్డు లోపలున్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలంటూ అప్పట్లోనే ఆదేశించారు. అయితే లోక్‌సభ ఎన్నికల షెడ్యూలు విడుదల కావడంతో ఆ ప్రతిపాదనకు బ్రేక్ పడింది. తాజాగా అంశాన్ని అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి కీలక నిర్ణయం తీసుకోనున్నారు. కాగా, ప్రభుత్వ నిర్ణయంతో ఈ ప్రాంతాలకు మహర్దశ పట్టనుంది. ప్రస్తుతం అరకొర నిధులతో సతమతమవుతున్న కార్పొరేషన్ల అభివృద్ధికి నిధులు దండిగా రానున్నాయి.

### విలీన ప్రతిపాదనలు ఉన్న మున్సిపల్ కార్పొరేషన్లు

- బడంగ్ పేట్ (రంగారెడ్డి జిల్లా)
- బండ్లగూడ (రంగారెడ్డి)
- మీర్‌పేట్- జిల్లెల గూడ (రంగారెడ్డి)
- బోడుప్పల్ ( మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా )
- ఫిర్జాదిగూడ ( మేడ్చల్ మల్కాజిగిరి)
- జవహర్‌నగర్ ( మేడ్చల్ మల్కాజిగిరి)
- నిజాంపేట్ ( మేడ్చల్ మల్కాజిగిరి)

### విలీనం కానున్న మున్సిపాలిటీలు

- రంగారెడ్డి జిల్లా పరిధిలో: పెద్దఅంబర్ పేట, ఇబ్రహీంపట్నం, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ నార్సింగి, ఆదిభట్ల, తుక్కుగూడ
- సంగారెడ్డి జిల్లా పరిధిలో: బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్
- మేడ్చల్ మల్కాజిగిరి పరిధిలో: దమ్మాయిగూడ, నాగారం, ఘట్కేసర్, గుండ్లపోచంపల్లి, తూముకుంట, కొంపల్లి, దుండిగల్, పోచారం

# మహిళలను సీఎం అవమానించారు, క్షమాపణ చెప్పాల్సిందే

అధికారం లోకి వచ్చినప్పటినుంచి ప్రజా పాలన, ఇందిరమ్మ పాలన అని ఊదర గొడుతున్నారని ఆరోపించారు. మహిళలకు ఇచ్చిన హామీలే కాంగ్రెస్ ను అధికారం లోకి తెచ్చాయి. మహిళలు రాష్ట్రంలో భయం తో బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళల పై అత్యాచారాలు పెరిగి పోతున్నాయి. ఇదే విషయాన్ని అసెంబ్లీ లో నేను ప్రస్తావిస్తుంటే అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలకు మైక్ ఇవ్వడానికి సీఎం రేవంత్ రెడ్డి భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. మేము నాలుగున్నర గంటలు అసెంబ్లీ లో నిలబడితే సీఎం అధికార పక్షం వాళ్లు రాక్షస ఆనందం పొందుతున్నారు. ఆడబిడ్డలు నిలబడితే వాళ్ళు ఆనందిస్తున్నారు. నాడు వైఎస్ ,చంద్రబాబు ,కేసీఆర్ లను సీఎం లుగా చూశాము. వాళ్ళు మహిళలు ఇన్ని గంటలు నిలబడితే స్పందించేవారు. ఎస్సీ వర్గీకరణ పై కోవా లక్ష్మి మాట్లాడాలి అనుకుంటే ఆమె కు కూడా మైక్ ఇవ్వలేదని సబితా ఇంద్రారెడ్డి ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు జరుగుతుంటే కనీస స్పందన లేదన్నారు. గతం లో ఇలా ఎపుడూ లేదు. స్పీకర్ కూడా మా వినతి ని పట్టించుకోలేదు. అంబెడ్కర్ దళితుల గురించే కాదు మహిళలకు ఇవ్వాల్సిన గౌరవం గురించి కూడా చెప్పారు. కనీసం దాన్ని పాటించలేదన్నారు. మా పేరు తీసుకున్నపుడు మేము వివరణ ఇవ్వాల్సిన అవసరం లేదు. భట్టి సీఎం పదవి కోసం కొట్లాడాల్సింది పోయి సీఎల్పీ పదవి మా వల్ల పోయింది అంటూ ఆరోపిస్తున్నారు.

### ఎంత మంది పార్టీలు మారలేదు

అసెంబ్లీ లొ ఇపుడున్న వాళ్లలో ఎంతమంది పార్టీలు మారలేదని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఎన్ని పార్టీలు మారారు. ఈ రోజు కూడా సీఎం రేవంత్ మమ్మల్ని మళ్ళీ నిందించారు. సభలో లేని ఎమ్మెల్సీ కవిత పేరు ను సీఎం తీసుకోవడం ఎంత వరకు కరెక్ట్ అన్నారు. ఆడబిడ్డలను అవమానించడమే ఈ సీఎం కు నిత్యకృత్యంగా మారిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం పదవి కున్న గౌరవాన్ని రేవంత్ కాపాడుకుంటే మంచిదని హితవు పలికారు. రాహుల్ గాంధీ రేవంత్ ను నమ్ముకున్నారు

ఆయన బతుకు సికింద్రాబాద్ స్టేషన్ చేస్తారా.? సభలో పురుష ఎమ్మెల్యేలు నిలబడితే అధికార పక్షం తీరు ఇలానే ఉంటుందా.? మహిళల పై అత్యాచారాల గురించి రేపు సభ లో లేవనెత్తుతాం. మాకు రేపు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలి మహిళల పై జరుగుతున్న ఆఘాయిత్యాల పై ప్రభుత్వం సమాధానం గురించి పట్టు బడతామని ప్రకటించారు. ఈ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరవాలన్నారు సబితా ఇంద్రారెడ్డి. మాకు అండగా నిలిచిన మహిళ లోకానికి బీ ఆర్ ఎస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు సబితా ఇంద్రారెడ్డి. మా ఎమ్మెల్యేలను పొలిసు వాహనాల్లో తెలంగాణ భవన్ కు తరలించడాన్ని ఖండిస్తున్నామన్నారు. చేవెళ్ల చెల్లెమ్మా అని నన్ను వైఎస్ పిలిచారు .కాంగ్రెస్ కాదని సబితమ్మ వాపోయారు.

### అవమానం బాధాకరం

ఈ రోజు మాకు శాసన సభ లో జరిగిన అవమానం బాధాకరమని సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. నాలుగున్నర గంటలు సభ లో మేము నిల్చున్నా పాలక పక్షం స్పందించక పోగా హేళన చేసిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో జూనియర్ ఎమ్మెల్యేల మాటలు బాధించాయన్నారు. మహిళల పై అత్యాచారాలు పెరిపోయాయి, శాంతి భద్రతలు దిగజారాయని తెలిపారు. నా ప్రచారానికి వస్తే కేసులు నమోదయ్యాయని సీఎం రేవంత్ అంటున్నారు. ఆయన ప్రసంగాల వల్ల నా మీదనే మూడు కేసులు నమోదు అయ్యాయని గుర్తు చేశారు. సీఎం రేవంత్ సమాచారం లేకుండా మాట్లాడుతున్నారు. ఈ రోజు కూడా మా మీద సీఎం రేవంత్ ఏదేదో మాట్లాడారు. మాకు మద్దతు ఇచ్చిన అన్ని వర్గాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని సునీతా లక్ష్మారెడ్డి ప్రకటించారు. దళితుల ఓట్ల తోనే మేము గెలిచాం .ఎవరు కాదన్నారు. ఎస్సీ వర్గీకరణ కు మేము వ్యతిరేకం అన్నట్టు గా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దిగజారి మాట్లాడారని సునీత లక్ష్మారెడ్డి తెలిపారు.

### రేవంత్ క్షమాపణ చెప్పాల్సిందే

మా సహచర మహిళా ఎమ్మెల్యేలు సబితా , సునీత లను సీఎం రేవంత్ కావాలనే టార్గెట్ చేశారని కోవా లక్ష్మి తెలిపారు. సీతక్క కు కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పినట్టే ఎమ్మెల్యేలు సబిత ,సునీత లకు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెబితే బాగుండేదన్నారు. మహిళా ఎమ్మెల్యేలంటే సీఎం రేవంత్ కు చిన్న చూపు అని ఎమ్మెల్యే కోవా లక్ష్మి అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఘనత తనదే అన్నట్టుగా సీఎం రేవంత్ మాట్లాడుతున్నారు. వర్గీకరణ కోసం సీఎం కేసీఆర్ ఎంతో ప్రయత్నించారు. అసెంబ్లీ లో తీర్మానం చేయడం తో పాటు పాటు పలు మార్లు ఢిల్లీ లో ప్రధాని ని కలిశారని ఎమ్మెల్యే కోవా లక్ష్మి తెలిపారు. ఓ వైపు ఇందిర సోనియా పేర్లు చెబుతూ రేవంత్ మరొ వైపు మహిళా ఎమ్మెల్యేలను అవమానిస్తున్నారు. సీఎం హొదా కు దగ్గట్టు రేవంత్ వ్యవహరించడం లేదన్నారు. మహిళా ఎమ్మెల్యేలంటే రేవంత్ కు ఎందుకు భయం ? అన్ని ప్రశ్నించారు. కేసీఆర్ ను ఆయన కుటుంబాన్ని తిట్టడం తప్ప సీఎం రేవంత్ కు వేరే పని లేదని కోవా లక్ష్మి మండిపడ్డారు.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు చారిత్రక తీర్పు

ఎస్సీ వర్గీకరణకు తాము అనుకూలమే అని ఇప్పటికే కోర్టుకి కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. గురువారం కోర్టు తీర్పు వెలువరించింది. మొత్తం ఏడుగురు సభ్యులతో కూడిన ధర్మాసనంలో 6:1 మెజార్టీతో ఈ తీర్పు వెల్లడైంది. జస్టిస్ బేలా త్రివేది మాత్రం ఈ తీర్పుతో విభేదించారు. ఈ అంశంపై మొత్తం ఆరు ప్రత్యేక తీర్పులను వెల్లడించింది సుప్రీంకోర్టు. కోటాలో సబ్ కోటా ఉండడం తప్పు కాదని స్పష్టం చేసింది.

అంతకు ముందు 2004లో ఐదుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం ఈవీ చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసులో వర్గీకరణ సాధ్యం కాదని వెల్లడించింది. ఇప్పుడు ఈ తీర్పుని పక్కన పెడుతూ వర్గీకరణను సమర్థించింది ధర్మాసనం. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఈ అంశంపై మూడు రోజుల పాటు కేసు విచారణ జరిగింది. ఈ విచారణ తరవాత కోర్టు తీర్పుని రిజర్వ్‌లో ఉంచింది. ఇప్పుడు తీర్పు వెల్లడించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో విచారణ జరిగిన సమయంలో కేంద్రం కీలక విషయాలు కోర్టుకి వెల్లడించింది. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణను తాము సమర్థిస్తున్నామని స్పష్టం చేసింది. దీన్ని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు ఈ తీర్పునిచ్చింది.

అయితే జస్టిస్ బేలా త్రివేది మాత్రం ఈ తీర్పుతో విభేదించారు. ఈ వర్గీకరణ సరికాదని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ అధికారం కల్పించడాన్ని వ్యతిరేకించారు. మిగతా 6గురు సభ్యులు మాత్రం ఒకే అభిప్రాయంతో తీర్పు వెలువరించారు.

# ప్రతిభ నిరూపించుకునే పాత్ర అది

## - మేఘా ఆకాశ్



విజయ్ ఆంటోనీ హీరోగా విజయ్ మిల్టన్ దర్శకత్వం వహించిన 'మళై పిడిక్కాద మనిదన్' (తెలుగులో తుఫాన్) చిత్రంలో తన పాత్ర అద్భుతంగా ఉంటుందని, ఇది తన సినీ కెరీర్‌కు ఓ టర్నింగ్ పాయింట్‌గా నిలుస్తుందని ఆ చిత్రంలో హీరోయిన్‌గా నటించిన మేఘా ఆకాష్ అభిప్రాయ పడింది. ఈ సినిమాలో తన పాత్ర గురించి ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'సాధారణంగా విజయ్ మిల్టన్ రూపొందించే సినిమాల్లో హీరోయిన్ పాత్ర ఎంతో బలంగా ఉంటుంది. ఈ సినిమాకు నన్ను సంప్రదించకముందే, స్టోరీ వినకముందే నా మనసులో ఒక బలమైన ముద్ర పడింది. ఖచ్చితంగా ఈ సినిమాల్లో నా పాత్ర బాగా ఉంటుందని ఊహించాను. నేను అనుకున్నట్టుగానే సినిమాలో మంచి పాత్ర లభించింది. ప్రతిభ నిరూపించుకునేందుకు ఓ మంచి అవకాశంగా భావిస్తున్నాను. ఈ సినిమా షూటింగ్ మొత్తం మరిచిపోలేని ఎన్నో అనుభూతులు మిగిలాయి. ఈ మంచి అవకాశాన్ని ఇచ్చిన చిత్ర బృందానికి ధన్యవాదాలు' అని పేర్కొన్నారు.

# వచ్చే నెల పట్టాలకెక్కనున్న ఎన్టీఆర్ సినిమా

స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్, హీరో ఎన్టీఆర్ కాంబినేషన్‌లో ఓ సినిమా రానున్నట్లు ప్రకటించి చాలా నెలలు అవుతోంది. అప్పటినుంచి దీనిపై ఎలాంటి అప్‌డేట్ లేకపోవడంతో అభిమానులంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త వైరల్‌గా మారింది. ఈ మూవీ షూటింగ్ సెప్టెంబర్‌లో ప్రారంభం కానున్నట్లు టాక్ వినిపిస్తోంది. మొదటి షెడ్యూల్ ఎన్టీఆర్ లేకుండానే ప్లాన్ చేస్తున్నారట. ప్రస్తుతం ఎన్టీఆర్ 'దేవర' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఇది పూర్తికాగానే ప్రశాంత్‌నీల్ ప్రాజెక్ట్‌లో ఆయన జాయిన్ కానున్నారని తెలుస్తోంది. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రానున్నట్లు టాక్ వినిపిస్తోంది.కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కుతోన్న చిత్రం 'దేవర' సినిమా నుంచి రెండోపాట త్వరలోనే విడుదల కానుంది. ఈనేపథ్యంలో నిర్మాత నాగవంశీ పెట్టిన పోస్ట్ ఎన్టీఆర్ అభిమానుల్లో జోష్ పెచ్చింది. 'అరవింద సమేత'లో ఎన్టీఆర్ పోస్టర్‌ను షేర్ చేసిన నాగవంశీ.. 'ఎన్టీఆర్‌ను ఇలా క్యూట్‌గా చూసి ఆరు సంవత్సరాలు అయింది. మళ్లీ ఇలా నవ్వుతూ రొమాన్స్ చేయడం చూస్తారు ఈసారి. మనకి అది సరిపోతుంది కదా' అని రాసుకొచ్చారు. దీంతో 'దేవర' నుంచి రొమాంటిక్ సాంగ్ రానుందేమోనని ఫ్యాన్స్ అనుకుంటున్నారు. సముద్రతీర ప్రాంతం నేపథ్యంలో రెండు భాగాలుగా 'దేవర' తెరకెక్కుతోంది. తొలి భాగం సెప్టెంబరు 27న విడుదల కానుంది. జాన్వీ కపూర్ ఈ సినిమాతోనే టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఇందులో ఆమె లుక్‌ను విడుదల చేయగా.. దానికి మంచి స్పందన వచ్చింది. ఇందులో ప్రతినాయకుడి పాత్రలో సైఫ్ అలీఖాన్, కీలక పాత్రలో శ్రీకాంత్ కనిపించనున్నారు.

# సీతకు ప్రముఖుల బర్త్‌డే విషెస్



సీతారామం' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు ఎంతగానో దగ్గరైంది మృణాల్ ఠాకూర్.ఈ చిత్రంతో ఇతర భాషల్లోనూ మంచి గుర్తింపును అందుకుంది. హను రాఘవపూడి తెరకెక్కించిన ఈ మూవీలో మృణాల్ తనలోని హావాభావాలకు తిరుగేలేదు.తనలోని అందానికి కొదువులేదు.ఇక నటనలో నిజాయితీకి తగ్గేదేలేదు.ఇది మృణాల్ ఏర్పరుచుకున్న సిగ్నేచర్. ఆగస్ట్ 1న తన పుట్టిన రోజున సందర్బంగా పలు సినీ ప్రముఖుల నుండి విషెష్ అందుతున్నాయి. ఈ అమ్మడు తెలుగులో ఎన్ని సినిమాల్లో నటించిన సీతా రామం తర్వాతే ఏదైనా అనేలా సినీ అభిమానుల్లో ఓ మార్క్ క్రియేట్ చేసింది. ఎంతలా అంటే ఈ సినిమాలో దుల్కర్ చెప్పే డైలాగ్ ఉంటుంది చూశారా..' కురుక్షేత్రంలో రావణ సంహారం..యుద్ధపు వెలుగులో సీతా స్వయంవరం అంటూ పలికిన డైలాగ్స్..ఎంతో అర్ధాన్ని తెలియాజేశాయి. ఈ మూవీలో లెటర్స్ తో.. సీత, రాముడి డైలాగ్స్ మెస్మరైజ్ చేస్తూ..ఒక్కసారిగా క్లైమాక్స్ తో అందరికి కళ్ళలో కంటనీరు వచ్చేలా దుల్కర్, మృణాల్ నటించారు .దీంతో మృణాల్ టాలీవుడ్ లో మంచి గుర్తింపు పొందారు. ఇక ఈ మూవీలో లెఫ్టినెంట్ రామ్‌గా దుల్కర్ నటించగా.. సీతగా, నూర్జహాన్ గా మృణాళ్ సహజన నటనను కనబరిచింది. ఈ మూవీని థియేటర్లో చూసిన ఆడియన్స్ ప్రతి ఒక్కరిని కదిలించింది. సీతగా తాను నటించిన పాత్ర అందరి గుండెలను హత్తుకుంది. అందుకే సీతగా నటించిన మృణాల్ స్థానం తెలుగు ఆడియన్స్ మనసుల్లో ఎప్పటికీ పదిలం. ఇక మృణాల్ ఠాకూర్ సినిమాల విషయానికి వస్తే..స్టార్ హీరోయిన్‌గా పేరు సొంతం చేసుకున్న ఆమె ప్రస్తుతం దక్షిణాదితోపాటు బాలీవుడ్‌లోనూ వరుస చిత్రాల్లో యాక్ట్ చేస్తున్నారు. ది ఫ్యామిలీ స్టార్ తరువాత కల్కి లో ఓ చిన్న పాత్రలో కనిపించింది. ఆ మధ్య చిరంజీవి హీరోగా వస్తున్న లేటెస్ట్ మూవీ విశ్వంభరలో నటించనుంది అనే వార్తలు వచ్చాయి కానీ, ఆ విషయం మాత్రం ఇప్పటివరకు ఎలాంటి అప్డేట్ రాలేదు. మహారాష్ట్రకు చెందిన మృణాల్..కెరీర్ స్టార్టింగ్ లో టెలివిజన్ నటిగా ఎంట్రీ ఇచ్చారు.ఇక ఆపై పలు హిందీ సీరియల్స్‌లో యాక్ట్ చేసి గుర్తింపు పొందింది.

# అభిమానుల కోరిక..

## సెల్ఫీ ఇచ్చిన మహేశ్ బాబు




మహేష్ బాబు...ఈ పేరు వెనుకాల ఓ వైవిధ్యమైన నటుడితో పాటు..ఓ సామజిక సేవకుడు ఉన్నాడు. ఎంతోమంది చిన్నపిల్లలకు గుండె ఆపరేషన్స్ చేపిస్తూ ఎంతో మందికి దేవుడయ్యాడు. దీంతో మహేష్ కు సినీ ప్రేక్షకులతో పాటు సమాజంలో కూడా చాలా మంది ఫ్యాన్స్ ఉన్నారు. ఈ నేపథ్యంలో మహేష్ బాబు ఓ స్టూడియోకి వెళ్లగా అక్కడ పలువురు అభిమానులు ప్రిన్స్ తో సెల్ఫీల దిగడం కోసం ఎగబడ్డారు. పలువురికి మహేష్ సెల్ఫీలు ఇస్తూ వచ్చాడు. ఈ క్రమంలో ఓ పోలీస్ కూడా దగ్గరికి వచ్చి సెల్ఫీ కోరగా..వెంటనే మహేష్ బాబు ఆయనకు సెల్ఫీ ఇచ్చాడు. ఇంకొంత మంది దూరం నుంచే ఫొటోస్ తీసుకోవడానికి ప్రయత్నించారు. దీంతో మహేష్ బాబు లేటెస్ట్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ సంక్రాంతికి 'గుంటూరు కారం' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చిన మహేష్ బాబు.. తన తర్వాతి సినిమా రాజమౌళి డైరెక్షన్‌లో చేయనున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఎప్పుడెప్పుడు షూటింగ్ మొదలవుతుందా అని ఎదురు చూస్తున్నారు మహేష్ ఫ్యాన్స్. ఈలోపు ఆయన కొత్త లుక్‌తో అభిమానులను ఖుషీ చేశాడు.ఈ సినిమా కోసం మహేష్ సరికొత్తగా మేకోవర్ అవుతున్నట్టు తెలుస్తోంది. లాంగ్ హెయిర్‌తో కనిపిస్తున్న మహేష్.. మీసాలు పెంచి, లైట్ గడ్డంతో ఫిట్‌గా ఉన్నాడు. ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్‌లో అడ్వెంచర్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నారు. ఆగస్టు 9 మహేష్ పుట్టినరోజున ఈ చిత్ర విశేషాలను తెలియజేసేలా రాజమౌళి ఎ÷-లాన్ చేస్తున్నారట. రెండు భాగాలుగా ఈ చిత్రాన్ని రూపొందించాలని, అన్ని అనుకున్నట్టు జరిగితే ఫస్ట్ పార్ట్‌ను 2026 లో రిలీజ్ చేయాలనుకుంటున్నారట. ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

# 35 - చిన్న కథ కాదు

## గ్లింప్స్ రిలీజ్

నివేదా థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన న్యూ ఏజ్ క్లీన్ ఎంటర్‌టైనర్ '35 - చిన్న కథ కాదు'. రానా దగ్గుబాటి సమర్పణలో సృజన్ యరబోలు, సిద్దార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నంద కిషోర్ ఈమాని దర్శకుడు. తాజాగా ఈ సినిమా నుంచి మొండి గురువు ఓ. చాణక్య వర్మకి సంబంధించిన 35 సెకెన్ల గ్లింప్స్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ సినిమాలో నటుడు ప్రియదర్శి ఓ కీలక పాత్రలో నటిస్తున్నాడు. గణిత ఉపాధ్యాయుడి పాత్రలో దర్శి కనిపిస్తున్న వీడియో ఆకట్టుకుంటోంది. ఆయన మొండితనం, క్రమ శిక్షణలో




చూపెట్టే నేర్పరితనం ఈ గ్లింప్స్‌లో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచాయి.తిరుపతి నేపథ్యంలో జరిగే ఈ కథలో నివేదా థామస్ తల్లి పాత్ర పోషించారు. పరీక్షల్లో కనీసం పాస్ మార్కులు రానందుకు తండ్రి మందలించగా. .కొడుకు అలిగి ఇంటి నుంచి వెళ్లిపోవడం.. అతడి కోసం తల్లి ఆరాట పడడం తదితర అంశాలతో ఈ సినిమా రూపొందింది. ఇదివరకే ఈ సినిమా నుంచి రిలీజైన టీజర్ ప్రేక్షకుల హృదయాలను హత్తుకు నేలా చేసింది.

వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా ఆగస్ట్ 15న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# కొండ ఎక్కుతున్న కొబ్బరి బోండం ధర

- ధరతో జనం గుండె గుభేళ్లు
- అడ్డు అదుపు లేకుండా కొబ్బరి బొండం వ్యాపారుల దోపిడీ
- బాటి ల్ల సైజు లో సైతం గోల్మాల్
- నియంత్రణ అధికారుల వైఫల్యం





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మానవ శరీరంలోకి తొంద రగా చక్కర పరిమితిని (గ్లూకోస్), శక్తిని అందించడానికి తోడ్పడే వాటిలో కొబ్బరి బొండం నీళ్లని ఎంతోమంది డాక్టర్లు చెబుతుంటారు. అందరికీ అనుకూలంగా, తక్కువ ధరలో విరివిగా దొరికే కొబ్బరి బోండాల ధరలు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే వి అని రాబోయే రోజుల్లో మాట్లాడుకోవాల్సి పరిస్థితి వస్తుందేమో. అవును నిజమే వ్యాపారుల అత్యాశ చూస్తే ప్రస్తుతం పరిస్థితి అలాగే తయారైంది. ధరల విషయంలో అధికారులు పట్టించుకోక, వ్యాపారులకు అడ్డు అదుపు లేకుండా పోయింది. వ్యాపారులు వారి ఇష్టం వచ్చిన రీతిలో ధరలు పెంచుతూ ప్రజల జేబులు చిల్లు చేస్తున్నారు. రెండు సంవత్సరాల క్రితం 60 రూపాయలు నుండి 80 రూపాయల వరకు ఉన్న లీటరు కొబ్బరినీళ్ళ ధర పెరుగుతూ క్రమంగా మూడు నెలల క్రితం వరకు 100 నుండి 120 రూపాయల వరకు చేశారు. ప్రస్తుతం లీటర్ కొబ్బరి బొండం నీరు మార్కెట్లో 150 నుండి 180 రూపాయల వరకు పెంచారు. ఆసుపత్రుల ఆవరణ ల లో ఏకంగా దోపిడీ చేస్తున్నారు. కావాలని అధిక ధరనే తీసుకుంటారు. పోనీ ఆ ధరను తీసుకున్న బోండాం నీళ్లు కరెక్ట్ గా లీటర్ బాటిల్లో నింపి ఇస్తారా అంటే అది లేదు. ( మొదట్లో ప్రతి వ్యాపారస్తులు లీటర్ బాటిల్ లో నే నింపిచ్చేవారు)ఈ రోజుల్లో ఎక్కువ శాతం చిరు వ్యాపారస్తులు నీళ్లు నింపి ఇచ్చే బాటిల్లు 750 నుండి 850 ఎం ఎల్ బాటిలు మాత్రమే ఉంటున్నాయి.చేసేది ఫుట్ పాతుల పై వ్యాపారమే అయిన కొన్ని ప్రాంతాల్లో వారి సంపాదన భారీగానే ఉంటుంది. ఈ చిరు వ్యాపారంతో నే కోట్ల సంపదలు పడగలెత్తిన వ్యాపారస్తులు ఉన్నారు.వ్యాపారస్తులకు ఒక్క బొండం హోల్సేల్గా 15 నుండి 25 రూపాయలుగా పలుకుతున్నా, విడిగా ఒక్క బొండం 50 నుండి 80 రూపాయల వరకు అమ్ముతూ వ్యాపారస్తులు భారీగా లాభాలు గడిస్తూ, తక్కువ సమయంలో ఎక్కువ సంపాదన ఆశతో, కొత్త కొత్త ఆలోచనలతో, జనాల్ని మోసం చేయడం లో నేర్పరులుగా తయారవుతున్నారు. లీటర్ బాటిల్ 1000 ఎం ఎల్ ఉండాల్సిన చోట బాటిల్ సైజ్ తగ్గించి 750 ఎం ఎల్ బాటిళ్ల లో కొబ్బరి నీళ్ళు నింపి అమ్ముతూ ప్రజలని బహిరంగంగా మోసం చేస్తున్నారు.

### ప్రజల జేబులకు చిల్లులు పెడుతున్న బాటిల్ కంపెనీలు

బాటిళ్ళ తయారీదారులపై అధికారుల నిఘా పూర్తిగా కరువైంది దానితో ఎవరికి నచ్చిన సైజులో వారు బాటిల్ ను తయారు చేసుకుంటూ ప్రజలను నిలువు దోపిడీకి గురి చేస్తున్నారు. బాటిల్స్ తయారు చేసే కంపెనీలపై అధికారుల నిఘా కరువై, ఫ్యాక్టరీ పరిమితులను అధిగమించి యాజమాన్యం వారి ఇష్టా రీతిలో బాటిల్ల సైజులు తయారు చేస్తూ విచ్చలవిడిగా బాటిళ్లను బహిరంగ మార్కెట్లో ప్రవేశపెడుతున్నారు ఫ్యాక్టరీ యజమానులు. అంతేకాకుండావ్యాపారస్తులకు లీటర్ బాటిల్స్ ఇవ్వాల్సిన చోట తక్కువ సైజు బాటిల్స్ వల్ల వచ్చే లాభాలు తెలిసి చిరు వ్యాపారస్తు లు వారే తక్కువ సైజులు బాటిల్లు తీసుకునేలా అలవాటు చేస్తూ ప్రత్యక్షంగా ప్రజల జేబులకి చిల్లులు పెడుతూ కనబడని బడా మోసగాళ్ళు గా ఫ్యాక్టరీ యజమానులు ముందంజలో ఉంటున్నారు. అటు బాటిల్స్ తయారు చేసే ఫ్యాక్టరీ యజమానులు, ఇటు కొబ్బరి బొండం అమ్మే వ్యాపారస్తులుప్రజలను ప్రత్యక్షంగా పరోక్షంగా మోసం చేస్తూ ఉన్న అధికారులు మాత్రం స్పందించకపోవడం విడ్డూరంగా మారింది.వ్యాపారు బహిరంగంగా చేస్తున్న మోసాలను పసిగట్టి ఫ్యాక్టరీ యజమాన్యంపై, కొబ్బరి బొండాల వ్యాపారల పైన నిఘా ఉంచి చర్యలు తీసుకోని, కేసులు నమోదు చేయవలసిన అవసరం బాధ్యత అధికారులకు ఉందని ప్రజలు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే బండ్ల పార్టీ మార్పులో
# బిగ్ ట్విస్ట్ మంత్రి జూపల్లి



**గద్వాల(ప్రశ్న న్యూస్)** గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పార్టీ మార్పులో బిగ్ ట్విస్ట్ చోటుచేసుకుంది మళ్లీ సొంత గూటికి వెళ్లాలని నిర్ణయించుకున్న బండ్లను బుజ్జగించేందుకు మంత్రి జూపల్లి గురువారం ఉదయం ఆయన ఇంటికి వెళ్లారు ఈ సందర్భంగా ఆయన కృష్ణమోహన్ రెడ్డిని పార్టీ మారొద్దని బుజ్జగించారు అనంతరం మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడుతూ గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి ఇంకా కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారని తెలిపారు పాత సంబంధాలతోనే ఇటీవల బీఆర్ఎస్ నేతలను కలిశారని పేర్కొన్నారు బండ్ల పార్టీ మార్పు వార్తలు అన్ని ఊహగానాలే అని కొట్టి పడేశారు తమ మధ్య ఎలాంటి గ్యాప్ లేదని అందరం కలిసే ఉన్నామని తెలిపారు.

# ఎవరి భిక్ష వల్లనో మంత్రి పదవి రాలేదు

- సీఎం రేవంత్ వ్యాఖ్యలపై హరీష్ కౌంటర్



**హైదరాబాద్,(ప్రశ్న న్యూస్):** అసెంబ్లీ సమావేశాలు ఈరోజు కూడా వాడివేడిగా జరిగాయి. సభలో మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌లపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే అప్పట్లో వైఎస్ వల్ల హరీశ్‌రావు మంత్రి అయ్యారని సీఎం గుర్తుచేశారు. ఈ విషయంపై హరీశ్‌రావు కౌంటర్ ఎటాక్ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. అనాడు నాకు మంత్రి పదవి ఎవరి భిక్ష వల్లనో రాలేదు. శ్రీమతి సోనియా గాంధీ గారి కోరిక మేరకు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చేరాము తప్ప పదవుల కోసం కాదు. నాకు మంత్రి పదవి వచ్చినపుడు టీఆర్ఎస్‌లోనే ఉన్నావ్.. ఆ ఊరేగింపులోనూ ఉన్నావు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ మంత్రి పదవికి రాజీనామా చేసినప్పుడు కూడా నా వెనకే ఉన్నావ్, నిక్కి నిక్కి చూశావ్. ఇదంతా నీ కళ్ల ముందు జరిగిందే. కానీ ఇవేమి తెలియనట్లు చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నావు. పదవులు, విలువల గురించి మాట్లాడే హక్కు నీకెక్కడిది రేవంత్ రెడ్డి. తెలంగాణ ఉద్యమంలో పదవులను గడ్డి పోచలుగా త్యజించిన చరిత్ర మాది. పూటకో పార్టీ మారిన రాజకీయ చరిత్ర నీది. పదవుల కోసం పెదవులు మూసుకున్న చరిత్ర నీది. ముఖ్యమంత్రి అయినప్పటికీ హుందాగా ప్రవర్తించడం లేదు. చీఫ్ మినిస్టర్‌గా కాకుండా, చిల్లరగా మాట్లాడే చీప్ మినిస్టర్ గా వ్యవహరిస్తున్నావు' అని హరీష్‌రావు సెటైర్లు గుప్పించారు. తెలంగాణ రాజకీయాలు రోజుకో పరిణామం హీటెక్కిపోతున్నాయి. అసెంబ్లీ సమావేశాలు మొదలుకుని.. గురువారం వరకూ ఎలా జరుగుతున్నాయో గమనిస్తున్నాం. ఒకరోజు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు.. మరో రోజు మాజీ మంత్రులు కేటీఆర్, తన్నీరు హరీష్ రావు ఇలా ఒక్కొక్కరిపై సీఎం రేవంత్ రెడ్డి.. మంత్రులు, ఎమ్మెల్యేలు ఓ రేంజిలో విరుచుకుపడ్డారు. అసెంబ్లీ వేదికగా టార్గెట్ చేస్తూ అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య పెద్ద మాటల యుద్ధమే నడుస్తూ వస్తోంది. సీనియర్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని టార్గెట్ చేస్తూ సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు మాట్లాడరన్నది బీఆర్ఎస్ ప్రధాన ఆరోపణ. 'కాంగ్రెస్‌లో అన్ని పదవులు అనుభవించి.. అధికారంలో లేకపోయేసరికి పార్టీ మారుతారా..? అయినా ఏ ముఖం పెట్టుకుని వచ్చారు' అని సభలో సీఎం తీవ్ర అవమానకరంగా మాట్లాడారని సబిత మీడియా వేదికగా భావోద్వేగానికి లోనయ్యారు. బీఆర్ఎస్ మహిళ ఎమ్మెల్యేల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో పెను దుమారాన్ని రేపిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలు ఒక్కసారిగా గందరగోళానికి దారితీశాయి. తమను ఉద్దేశించే సీఎం ఈ వ్యాఖ్యలు చేశారంటూ బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, ఇతర బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కుర్చీల్లోంచి లేచి నిరసన తెలిపారు. వెల్‌లోకి దూసుకొచ్చి పోడియంను చుట్టుముట్టారు.

# ఫైలుకు ఓ రేటు.. ఇక్కడ సపరేటు

- తిరుమలగిరి ఎంవీఐ అవినీతి లీలలు
- అధికారులు సిబ్బంది దోచుకోవడం డ్యూటీ నా.?
- ఆర్టిఏ కార్యాలయాలలో నిలువు దోపిడి పట్టించుకునేది ఎవరు.?
- నల్ల డబ్బుతో కోట్లకు పడగలెత్తిన ఆర్టిఏ అధికారులు
- నల్ల కుబేరులపై ఏసీబీ దాడులు ఎప్పుడో.?
- మోటార్ క్యాబ్, ఆటో రిక్షా స్టేట్మెంట్, గూడ్స్ వాహనానికి, పర్మిట్ కు, రద్దుకు సపరేట్ ధరల






**సికింద్రాబాద్(ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో ఆర్టిఏ అధికారుల అవినీతి లీలలు అన్నీ ఇన్ని కావు ఒక్కొక్క అధికారి అవినీతి సొమ్ము కోట్లలో ఉందంటే అతిశయోక్తి లేదు. చాలామంది అధికారులు అందిన కాడికి దండుకొని కోట్లకు పడగలెత్తారు కావాలంటే వాళ్లపై దాడులు చేస్తే ప్రభుత్వాలకు వాస్తవ నిజాలు తెలుస్తాయి. అందులో భాగంగాసికింద్రాబాద్ తిరుమల గిరి ఆర్టీఏ ఇంచార్జిగా ఉన్న ఎంవీఐ ఎర్ర స్వామి అవినీతి పట్ల ప్రజలు, సిబ్బంది సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎవరి నుండి ఏమి తీసుకుంటారో మీ ఇష్టం నాకు మాత్రం ఇంత చెల్లించాల్సిందేనని తనకంటూ ప్రత్యేక రేట్లు ఫిక్స్ చేసి మరీ వసూళ్లకు పాల్పడుతున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ గతంలో ఎప్పుడూ ఇటువంటి పరిస్తితి లేదని బాధితులు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే కొత్త వాహనాలను కొన్న వారు కానీ, పాత వాహనాల పర్మిట్ రెన్యువల్ కోసం కానీ, ఆటో రిక్షా స్టేట్మెంట్ కు కానీ ఇలా వాహనాలకు సంబంధించిన విషయాలన్నింటికి ఆర్టీఏ సంతకం తప్పని సరి. ఆర్టీఏ వ్యవహారాలన్నీ ఆన్ లైన్ అయినప్పటికీ ఈ వ్యవహారాలను తరచుగా చూసే వారికే ఒక అవగాహణ ఉంటుంది. కాబట్టి కొత్తగా వాహనాలను కొనుగోలు చేసిన వారు కానీ, ఇతరత్రా పనుల కోసం కానీ ఎక్కవ సమయం కేటాయించలేక మద్యవర్తులను ఆశ్రయిస్తుంటారు. నామమాత్రపు డబ్బులను చెల్లించి తమ పనులను చేయించుకుంటూ ఉంటారు. ఐతే సికింద్రాబాద్ తిరుమలగిరి ఆర్టీఓ కార్యాలయంలో ఆర్టీఏ అధికారి లేకపోవడంతో ఎంవీఐగా ఉన్న ఎర్ర స్వామికే ప్రభుత్వం ఇన్చార్జి బాధ్యతలను అప్పగించింది. ఐతే ఈ అధికారి దీపం ఉండగానే ఇళ్లు చక్కబెట్టుకోవాలనే తలంపుతో అందిన కాడికి దోచుకునే ప్రక్రియకు శ్రీకారం చుట్టారని వాహన దారులు వాపోతున్నారు. తన అవినీతి దందాలో బాగంగా తన సంతకం కావాలంటే మోటార్ క్యాబ్ రిజిస్ట్రేషన్ కు, పిక్ అప్ వ్యాన్ కు, ఎల్జీవీ, కొత్త పర్మిట్ కు, పర్మిట్ రద్దు, పర్మిట్ తో కలిపి ఎల్జీవీకి, ఆటో రిక్షా కు, ఆటో రిక్షా స్టేట్ మెంట్ కు తనకు ప్రత్యేకంగా చెల్లించాల్సిందే నని లేదంటే ఏదో ఒక కారణంతో ఫైల్ ను పక్కన పెట్టడం లేదా తిరస్కరిస్తున్నట్లు వెల్లడిస్తున్నారు. కాబట్టి ఉన్నత అధికారులు, అవినీతి నిరోధక శాఖ అధికారులు స్పందించి విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అదే విధంగా వెంటనే తిరుమలగిరి ఆర్టీవో కార్యాలయానికి పూర్తిస్థాయి అధికారిని వెంటనే కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# మహిళలను అవమానించిన సిఎం రేవంత్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** తెలంగాణ శాసనసభలో మహిళా నేతల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యలు గాను వెంటనే క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటనను విడుదల చేశారు. నిండు శాసనసభలో సీఎం, డిప్యూటీ సీఎంలు మహిళల పట్ల అత్యంత అవమానకరంగా ప్రవర్తించారని... వారి ప్రవర్తన తనను ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. వెంటనే మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డికి సీఎం, డిప్యూటీ సీఎంలు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి ఇద్దరూ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు కూడా అని చెప్పుకొచ్చారు. ఎంతో హుందాగా, ప్రజలకు సేవ చేసే గుణం వారిదన్నారు. అలాంటి మహిళ నేతలను ఇంత చులకనగా మాట్లాడటం సిగ్గు చేటని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ఈ వ్యాఖ్యలు వారిద్దరిపై మాత్రమే కాదు మొత్తం మహిళలపై వారికున్న చులకన భావాన్ని తెలియజేస్తోందన్నారు. కచ్చితంగా మహిళలంతా కాంగ్రెస్ నేతల వ్యవహార శైలిని గమనిస్తున్నారని.. వారికి సరైన సమయంలో బుద్ధి చెప్పటం ఖాయమని కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు మహిళ సభ్యులపై సీఎం వ్యాఖ్యలకు నిరసనగా నేడు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు కేటీఆర్ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.. బుధవారం తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ మహిళ ఎమ్మెల్యేల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో పెను దుమారాన్ని రేపిన విషయం తెలిసిందే. నిన్న ఉదయం ద్రవ్యవినిమయ బిల్లును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశపెట్టగా.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చర్చను మొదలు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలంటూ కేటీఆర్ డిమాండ్ చేస్తుండగా.. మధ్యలో రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని మాట్లాడారు. 'ప్రతిపక్ష సభ్యులు కలిసివస్తారనుకున్నాం. కానీ, ప్రతిపక్ష నేత సభకు రారు. కేటీఆర్‌కు సూచన చేస్తున్నా. వెనుక ఉన్న అక్కలు ఇక్కడ ముంచి అక్కడ తేలారు. వాళ్లను నమ్ముకుంటే జూబ్లీ బస్టాండులో కూర్చోవాల్సిందే' అని రేవంత్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు ఒక్కసారిగా గందరగోళానికి దారితీశాయి. తమను ఉద్దేశించే సీఎం ఈ వ్యాఖ్యలు చేశారంటూ బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, ఇతర బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కుర్చీల్లోంచి లేచి నిరసన తెలిపారు. వెల్‌లోకి దూసుకొచ్చి పోడియంను చుట్టుముట్టారు. ఒకానొక సందర్భంలో మాజీ మంత్రి సబిత కంటతడి పెట్టారు. తనను ఎందుకు టార్గెట్ చేశారని ప్రశ్నించారు. 'ఓ అక్కగా కాంగ్రెస్‌లోకి రా తమ్ముడూ అని రేవంత్‌ను ఆహ్వానించానని, కాంగ్రెస్‌లో ఆశాకిరణం అవుతావని, సీఎం అవుతావని ఆశీర్వదించాను' అని సబిత తెలిపారు. దీంతో సీఎం రేవంత్ మళ్లీ కల్పించుకుంటూ.. తనను మోసం చేసిన సబితక్కతో జాగ్రత్తగా ఉండాల్సిందిగా కేటీఆర్‌కు సూచన చేశానని అన్నారు. అలాగే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా బీఆర్ఎస్‌పై ఎదురు దాడికి దిగారు. 2004 నుంచి 2009 వరకు కాంగ్రెస్ పార్టీ



సబితా ఇంద్రారెడ్డికి అనేక పదవులు ఇచ్చింది. కానీ.. సబితా ఇంద్రారెడ్డి పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరి మోసం చేశారు. ఒక దశాబ్ద కాలం సబితకు మంత్రి పదవి ఇచ్చాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుంటే సబిత బీఆర్ఎస్‌లోకి వెళ్ళారు. కాంగ్రెస్ నన్ను సీఎల్పీ లీడర్ చేస్తే నా వెనక ఉండాల్సింది పోయి పదవి కోసం సబిత పార్టీ మారారు' అంటూ భట్టి విమర్శలు గుప్పించారు. సీఎం, డిప్యూటీ సీఎం వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ సభ్యులు నిరసనకు దిగారు. స్పీకర్ పోడియం వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. అయితే సభ్యుల ఆందోళనల మధ్యే ద్రవ్యవినిమయ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది.


**PUBLIC NOTICE**

This is to inform all the concerned that our client is intending to purchase the land admeasuring 200 square yards equivalent to 167.2 Sq.mts on Open Plot bearing No.140 belonging to Sri Sudagani Sai Siva Rama Krishna S/o.Sri S.Buchaiah and Kum Thanda Sanjana D/o.Sri T.Prabhakar in Sy.No. 55 situated at Vampuguda, Kapra, under GHMC, Kapra Circle and Mandal, Medchal Malkajgiri District, Telangana State. Any person having any claim, right, interest over the said land or having any objection to the proposed sale transaction may lodge such claims, rights or objections in writing with the undersigned within 7 days from today. Our client shall otherwise proceed with the proposed purchase of the said land and register the Sale Deed. Any objections/claims received thereafter will not be considered or be binding on our client.

A.S. BHASKAR GIRI
ADVOCATE
Off:12-10-406/26, Sitafalmandi,
Secunderabad -500 061
Cell: 9885591842


Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588